



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY









SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 13 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ గురువారం 19 సెప్టెంబర్ 2024 పేజీలు : 12 వెల : 2/-


# నాలుకలకు తాళం వేస్తా



## జగన్ చెవికి జీవో కట్టి తిప్పుతా.. చంద్రబాబు ఫైర్

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

తన తీరుకు భిన్నంగా మాట్లాడారు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. అమరావతిపై తప్పుడు వ్యాఖ్యలు చేస్తే నాలుకలకు తాళాలు వేయాల్సి వస్తోందన్న ఆయన.. వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిపైనా సంచలన వ్యాఖ్యలు మిగతా 2లో..

## వైఎస్ సునీత- సీబీఎన్ అపాయింట్మెంట్ 10 లక్షలా ?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

ముఖ్యమంత్రి చంద్రబాబు అపాయింట్మెంట్ ఇపుడు బాగానే దొరుకుతుంది. అయితే దానికో దగ్గర దారి ఉంది. అదే వరద సహాయం నిమిత్తం చెక్కులు తీసుకుని వెళ్తే మిగతా 2లో..

## అంతరిక్ష రంగానికి శుభవార్త

### "బాస్" గురించి వెల్లడించిన ప్రధాని!



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :**

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐ.ఎస్.ఎస్.) గురించి తెలిసిందే. ఈ కేంద్రాన్ని అమెరికా, రష్యా, జపాన్, కెనడా, ఐరోపా దేశాలకు చెందిన అంతరిక్ష సంస్థలు కలిసి నిర్మించాయి. ఈ సమయంలో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) భారతదేశపు మొట్టమొదటి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని ప్రారంభించనుంది. అవును... భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో), 2028 నాటికి భారతదేశపు మొట్టమొదటి మిగతా 2లో..

## తెలంగాణ కాంగ్రెస్‌లో కొత్త శకం

### అన్నప్రాసన నాడే ఆవకాయ!



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :**

ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన్నప్పటికీ తెలంగాణలో పదేళ్ల అధికారంలోకి రాలేకపోయింది కాంగ్రెస్ పార్టీ. అలాంటి పార్టీని టీపీసీసీ చీఫ్ గా ఒడ్డున పడేసిన రేవంత్ రెడ్డి సీఎం అయి ఆ బాధ్యతల నుంచి తప్పుకొన్నారు.. మరి ఆ స్థానంలోకి వచ్చేది ఎవరు? అనేది అత్యంత ఉత్కంఠ నెలకొంది. దీనికి తెరదించుతూ తొలి నుంచి పార్టీనే నమ్ముకున్న, రేవంత్ కు అన్ని విధాలా సహకరించిన మహేష్ కుమార్ గౌడ్ ను టీపీసీసీ చీఫ్ పదవి మిగతా 2లో..

## తెర మీదకు కొత్త కార్పొరేషన్

### మాట నిలబెట్టుకున్న నారా లోకేష్



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో మాజీ సైనికుల కోసం ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దేశం కోసం సేవలందించిన మాజీ సైనికుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని మంత్రి నారా లోకేష్ గతంలో ఆయన చేపట్టిన మిగతా 2లో..

## పవన్ పోరాట యోధుడు

### ఏపీ డిప్యూటీ సీఎం కళ్యాణ్‌పై చంద్రబాబు ప్రశంసలు



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రశంసల వర్షంకురిపించారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మిగతా 2లో..

## విజయవాడలో షర్మిల భారీ ఆందోళన



**విజయవాడ, విశ్వంవాయిస్ న్యూస్ :**

రైల్వే శాఖ సహాయమంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టు చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై దుమారం చెలరేగుతోంది. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ ఉద్యమిస్తోంది. పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగింది. నిరసన ప్రదర్శనలతో హోరెత్తిస్తోంది. దిష్టిబొమ్మలనూ దగ్ధం చేస్తోంది. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని ఉద్దేశించి రవ్‌నీత్ సింగ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీ దేశంలోనే అతిపెద్ద ఉగ్రవాదిగా అభివర్ణించారు. అమెరికా పర్యటన సందర్భంగా రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను వేర్పాటువాదులు, విధ్వంసకారులు, విచ్ఛిన్నవాదులు మాత్రమే సమర్థిస్తారని పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్‌తో బంధంపై అలీ కౌంటర్ ఏదో ఒక రోజు ఆయన నాయనమ్మకు పట్టిన గతే రాహుల్ గాంధీకి పడుతుందని రవ్‌నీత్ హెచ్చరించారు. అసలు రాహుల్ గాంధీ భారతీయుడే కాదని అన్నారు. ఆయనకు దేశం మీద ఎలాంటి ప్రేమ లేదని అన్నారు. విదేశాలకు వెళ్లినప్పుడల్లా భారత్‌పై విషం చిమ్ముతుంటాడని చెప్పారు. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ మిగతా 2లో..

## త్వరలో ఏపీలో జమిలి ఎన్నికలు ?

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** కేంద్రంలో బిజెపిపార్టీ అధికారంలో ఉన్నది.. ఇప్పటికే మూడుసార్లు మోదీ కేంద్రంలో విజయాన్ని అందుకోవడంతో త్వరలోనే జమిలి ఎన్నికలు వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లుగా వార్తలు వినిపిస్తున్నాయి. ఎప్పుడు అనే విషయం చెప్పకపోయినా కూడా ఈ ప్రభుత్వం ఐదేళ్లపాటు అధికారంలో ఉండదని విషయం పైన చాలా సంకేతాలు కనిపిస్తున్నాయి. దేశమంతటా కూడా ఒకేసారి రాష్ట్ర, లోక్సభ ఎన్నికలు జరిగే ప్రయత్నాలు జరుగుతున్నట్లు సమాచారం. ఇప్పటికే ప్రధాన మోడీ తో పాటు కీలకమైన భాగస్వాములతో కూడా పలు చర్చలు జరిపిన తర్వాతే త్వరలో మాట్లాడే అవకాశం ఉందని అందరిని ఒప్పించే విధంగా ప్లాన్ చేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఒకవేళ జమిలి ఎన్నికలు ఆంధ్రప్రదేశ్లో జరిగితే.. ఎవరిది అవకాశం ఉంటుంది అనే విషయం మాత్రం



ఇప్పుడు అన్ని పార్టీలలో ఒక్కసారిగా చర్చలు జరుగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్లో ప్రస్తుతం కూటమి పార్టీలు బలంగానే ఉన్నాయంటూ 100 రోజుల పాలన అద్భుతంగా ఉందంటూ మంత్రులు కూడా బాగానే పని చేస్తున్నారంట మిగతా 2లో..

## బాలినేని రాజీనామా లేఖా బాణం!



### జగన్‌ను కడిగేస్తూ..

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** రాజకీయాల్లో ఒక పార్టీని వీడి మరొక పార్టీలోకి మారేటప్పుడు అప్పటివరకు ఉన్న పార్టీని విమర్శిస్తూ వెళ్లడం సహజం. అయితే, అది పార్టీ అధిష్ఠానానికి సంబంధం లేని నాయకులైతే ఫర్వాలేదు. ప్రజలు కూడా లైట్ గా తీసుకుంటారు. కానీ, అధిష్ఠానం సొంత మనుషులే నిలదీస్తే.. అదికూడా విధానాలను కడిగేస్తే చాలా నష్టమే. అధినేతకు తీవ్రమైన సవాల్ గానే నిలుస్తుంది. ఇప్పుడు ఏపీలో వైసీపీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి అదే పనిచేశారు. వైసీపీ అధినేత జగన్ కు మామ వరుసయ్యే బాలినేని ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఆ పార్టీని బలోపేతం చేశారన్న పేరుంది. పలుసార్లు ప్రత్యక్ష ఎన్నికల్లో గెలవడమే కాక.. ఉమ్మడి ఏపీ, విభజిత ఏపీలోనూ మంత్రిగా పనిచేసిన అనుభవం ఉంది. కానీ, పార్టీలోనే ఉన్న తన బావమరిది వరుసయ్యే వైవీ సుబ్బారెడ్డితో బాలినేనికి విభేదాలు ఏర్పడ్డాయి. అధిష్ఠానం కూడా వైవీ వైపే నిలవడంతో బాలినేని తన దారి తాను చూసుకున్నారు. విధానాలు నచ్చలే.. ఎన్నికలకు ముందు కూడా వైసీపీలో బాలినేని కలకలం రేపారు. లైట్ గానే అయినా.. పార్టీని వీడనున్నట్లు సంకేతాలు పంపారు. కానీ అప్పట్లో అధిష్ఠానం మిగతా 2లో..

## ఢిల్లీ కొత్త సీఎం ఆతిశీ మార్లేనా సింగ్

### మన మదనపల్లె టీచర్



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :**

దేశ రాజధాని ఢిల్లీకి కొత్త సీఎంగా బాధ్యతలు చేపట్టనున్న ఆతిశీ మార్లేనా సింగ్... ఉన్నత విద్యావంతుల కుటుంబం నుంచి వచ్చారు. ఆమె తల్లిదండ్రులిద్దరూ ప్రొఫెసర్లు కావడమే దీనికి నిదర్శనం. పంజాబీ నేపథ్యం ఉన్నప్పటికీ ఆతిశీ పూర్తిగా పుట్టి పెరిగింది ఢిల్లీలోనే కావడం గమనార్హం. ఇప్పుడు ఏకంగా ఆ రాష్ట్రానికి సీఎంగా బాధ్యతలు చేపట్టనున్నారు. వాస్తవానికి మిగతా 2లో..

(మొదటిపేజీ తరువాయి)

## నాలుకలకు తాళం వేస్తా

చేశారు. సౌమ్యంగా.. పాలిష్డ్ గా మాట్లాడితే చెవికి ఎక్కటం లేదన్న ఆయన.. సీరియస్ అయ్యారు. తనకు ఏ మాత్రం సూట్ కాని మాటలతో నిప్పులు చెరిగిన ఆయన.. "మీకు మర్యాదగా చెబితే చెవిక్కెడం లేదు. రాజధాని అమరావతి గురించి మరోసారి తప్పుగా మాట్లాడితే నాలుకలకు తాళాలు వేయాల్సి వస్తుంది. తిన్నింటి వాసాలు లెక్క పెడుతూ అసహ్యమైన రాజకీయాలు చేస్తారా?" అంటూ విరుచుకుపడ్డారు. భారీ వర్షాలు.. వరదలకు రాష్ట్రం అతలాకుతలం అయితే వైసీపీ నేతలు బుద్ధి లేకుండా మాట్లాడుతున్నారని.. బాధితులకు కనీసం సాయం చేసేందుకు ముందుకు రాలేదన్నారు. కుట్రపూరితంగా బోట్లు విడిచి పెట్టి ప్రకాశం బ్యారేజీని కూల్చాలనుకున్నారన్నారు. వైసీపీ నేతల్ని అదుపు తప్పిన ఏనుగులుగా అభివర్ణిస్తూ (ఇక్కడ ఇంగ్లిష్ లో రోగ్ ఎలిఫెంట్స్ గా పేర్కొన్నారు).. "మీకు ఏం చేయాలో అది చేసి చూపించాల్సిందే. రేపు అదే జరుగుతుంది. రాజధాని అమరావతి మునిగిపోయిందని దుష్ప్రచారం చేస్తున్నారు. ఈ మేధావుల్ని చెన్నై.. బెంగళూరు.. ముంబయి.. హైదరాబాద్ లను కూడా మార్చేయమనండి. వాళ్ల ఇంటికి నీళ్లు వస్తాయని ఆకాశం మీదకు పోతారా? హుద్ హుద్ తుపానుకు విశాఖ ఏమైంది? తిరుపతి.. నెల్లూరు.. కర్నూలుకు వరదలు రాలేదా? ఆ మాటకు వస్తే ఏ నగరం సురక్షితం? పోనీ పులివెందులలో రాజధాని పెడితే సురక్షితమా?" అంటూ నిప్పులు చెరిగారు. ప్రైవేటు వైద్య కాలేజీల జీవోను ఒకసారి చూస్తే అర్థమవుతుందని.. తమ తప్పు ఏమీ లేదన్న చంద్రబాబు.. "ఆ జీవోను జగన్ చెవికి కట్టి రాష్ట్రమంతా తిప్పుతా. అప్పుడే అసలు వాస్తవాలు బయటకు వస్తాయి" అంటూ మండిపడ్డారు. వైసీపీ అధినేత జగన్ ను పలు రకాలుగా విమర్శించిన చంద్రబాబు.. కాకినాడ జిల్లాలో సంభవించిన వరదలకు నష్టపోయిన బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన జగన్.. కనీసం నీళ్లలో కూడా దిగలేదన్నారు. "బాధితుల్ని పరామర్శించేందుకు వెళ్లి కనీసం నీళ్లలోకి దిగారా? బురదలో దిగేందుకు ఆలోచించేవాళ్లు ప్రజాస్వామ్యంలో నాయకులుగా పనికొస్తారా? ఒక పేపరు పెట్టుకొని తప్పుడు ప్రచారాలు చేస్తూ బతికిపోవాలనుకుంటున్నారు. వారి ఆటలు సాగవని చెప్పటానికే ప్రజలు 11 సీట్లు ఇచ్చారు. ప్రజలు బాధల్లో ఉంటే పుండు మీద కారం చల్లినట్లుగా ఇష్టానుసారం మాట్లాడుతున్నారు" అంటూ మండిపడ్డారు.

## అపాయింట్మెంట్ 10 లక్షలా ?

సీఎం ని కలవవచ్చు. ఇది ప్రచారంగా సాగుతోంది. దానిని ఆసరాగా చేసుకుని చాలా మంది సీఎం ని ఇలాగే కలిశారు. కొంతమంది వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరాలని అనుకుంటున్న వారు కూడా బాబు అపాయింట్మెంట్ కోసం గత కొన్నాళ్ళుగా వెయిట్ చేసి చివరికి అనూహ్యంగా వరదలు రావడం విరాళాల కోసం సీఎం పిలుపు ఇవ్వడంతో ఈ రూట్ ని ఎంచుకుని కలిశారు అన్న చర్చ కూడా నడుస్తోంది అదే విధంగా వివిధ రంగాలకు చెందిన వారు కూడా ఇదే విధంగా సీఎం ని కలుస్తున్నారు అని అంటున్నారు. ఇపుడు ఆ కోవలోకి వైఎస్ జగన్ సోదరి వైఎస్ సునీత కూడా వచ్చారు అని అంటున్నారు. ఆమె ఏకంగా పది లక్షల రూపాయల చెక్కుని తీసుకుని వెళ్ళి వరద బాధితులకు అందించారు. ఆ సందర్భంగా ఆమె తన తండ్రి వైఎస్ వివేకా హత్య కేసు విషయం గురించి చెప్పాల్సింది చెప్పారని అంటున్నారు. నిజానికి చూస్తే వైఎస్ ఫ్యామిలీ ఇటు నారా ఫ్యామిలీ. ఈ రెండు రాజకీయంగా దశాబ్దాలుగా ఎదురు పడుతూనే ఉన్నాయి. ఆ ఇంటి మీద కాకి ఈ ఇంటి మీద వాలదు అన్నది ఒక పాత సినిమా డైలాగ్. అచ్చం అలాంటిదే ఈ రెండు కుటుంబాల మధ్యన ఉంది అని అంటున్నారు. ఆ కుటుంబంలో నుంచి ఒకరు వెళ్ళి చంద్రబాబుని కలవడం వరద బాధితులకు పది లక్షల రూపాయల విరాళం ఇవ్వడం మంచిదే అయినా దాని కంటే ఆమె సొంతంగా ఆ నిధులతో వరద బాధితులకు సాయం అందించి ఉంటే బాగుండేది అని అంటున్నారు. వైఎస్సార్ కుటుంబం అంటేనే ఏపీలో ఒక బ్రాండ్ ఇమేజ్ ఉన్న ఫ్యామిలీ అన్నది అందరికీ తెలిసిందే. ఆమె తన తండ్రి హత్య కేసు విషయం సీఎం కి వివరించే ప్రయత్నం కోసం వెళ్ళి మధ్యలో ఈ వరద బాధితులకు సాయం అని నాటకం ఏంటి అని వైసీపీ అభిమానులు ఫైర్ అవుతున్నారు. అంతే కాదు వైఎస్సార్ అభిమానులు అయితే సోషల్ మీడియా వేదికగా దీని మీదనే డిస్కషన్ చేస్తున్నారు. వైఎస్సార్ అన్నది ఒక బిగ్ సౌండ్ అని ఆ కుటుంబానికి చెందిన మహిళ ఈ విధంగా వ్యవహరించడమేంటని అంటున్నారు. కుటుంబ కలహాలు వ్యక్తిగత విభేదాలు వస్తే ఇలాగే చేస్తారా అన్న చర్చ కూడా నడుస్తోంది. పెద్ద వారి పేరు ప్రఖ్యాతులు నిలపాలి కదా అని కూడా అంటున్నారు. తమ పేరుకు ముందు వైఎస్ అని తగిలించుకుని మరీ ఇలా చేయడమేంటి అని కూడా అంటున్నారు.

## శుభవార్త

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని ప్రారంభించనుంది. ఈ మేరకు తాజాగా భారతీయ విజాన సమ్మేళన్ లో పాల్గొన్న ఇస్రో ఛైర్మన్ ఎస్ సోమనాథ్ ఈ మేరకు భారతీయ అంతరిక్ష స్టేషన్ (బీఏఎస్) పై కీలక ప్రకటన చేశారు. తాజాగా ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఇస్రోకు సంబంధించిన పలు ప్రతిపాదనలకు ఆమోదం లభించింది. ఇందులో భాగంగా... చంద్రయాన్-4, భారతీయ అంతరిక్ష స్టేషన్, వీనస్ మిషన్, మొదలైన ప్రయోగ వాహనాలను అభివృద్ధి చేయడం వంటి ప్రతిపాదనలు ఉన్నాయి. ఇదిలా ఉండగా గతంలోనే ఈ విషయాలపై స్పందించిన సోమనాథ్... ప్రస్తుతం ఉన్న లాంఛర్ సామర్థ్యాలతోనే 2028కల్ల మనదేశ అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటుచేయాలని భావిస్తున్నట్లు తెలిపారు. భారత్ తో పాటు ఇతర దేశాలు, పలు సంస్థలు సైతం ప్రయోగాలు నిర్వహించేందుకు వీలుగా దీన్ని తీర్చిదిద్దాలనుకుంటున్నట్లు పేర్కొన్నారు. తాజాగా ఈ విషయంపై ఎక్స్ లో స్పందించిన ప్రధాని... "అంతరిక్ష రంగానికి శుభవార్త! గగన్ యాన్ కార్యక్రమాన్ని విస్తరిస్తూ భారతీయ అంతరిక్ష్ స్టేషన్ (బీఏఎస్) దిశగా తొలి అడుగు వేయడానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది!.. ఈ మైలురాయి నిర్ణయం మనల్ని 2035 నాటికి స్వయం-స్థిరమైన అంతరిక్ష కేంద్రానికి, 2040 నాటికి క్రూడ్ లూనార్ మిషన్ కు చేరువ చేస్తుంది!" అని పేర్కొన్నారు!

## కొత్త శకం

వరించింది. ఆయన బాధ్యతల స్వీకారంతోనే తెలంగాణ కాంగ్రెస్‌లో కొత్త శకం మొదలైంది. ఇప్పటివరకు పలు సామాజికవర్గాలు టీపీసీసీ చీఫ్ బాధ్యతలు చేపట్టాయి. కానీ, తొలిసారిగా గౌడ్ వర్గానికి చెందిన నాయకుడు టీపీసీసీ చీఫ్ కావడమే ఇక్కడ విశేషం. వెలమ నుంచి మాల వరకు ఉమ్మడి ఏపీలో పీసీసీ అధ్యక్షులుగా వ్యవహరించినవారిలో వెలమ (జలగం వెంగళరావు -2సార్లు), గడ్డం వెంకటస్వామి (మాల) వంటి దిగ్గజ నాయకులతో పాటు కొణిజేటి రోశయ్య (వైశ్య), ఎం.సత్యనారాయణరావు (వెలమ) వంటి సీనియర్లు ఉన్నారు. ఇక రెడ్డి వర్గానికి చెందినవారి సంఖ్య చాలా పెద్దదే. నీలం సంజీవరెడ్డి నుంచి నేటి విభజిత ఏపీలో వైఎస్ షర్మిల వరకు ఉన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి రెండుసార్లు ఏపీసీసీ చీఫ్ పదవిని చేపట్టారు. మున్నూరు కాపు, కాపు సామాజిక వర్గానికి చెందిన మల్లిపూడి పల్లంరాజు, కె.కేశవరావు, వి.హనుమంతరావు, డి.శ్రీనివాస్, బొత్స సత్యనారాయణ తదితరులున్నారు. మరోవైపు కోన ప్రభాకర్ రావు వంటి బ్రాహ్మణ నాయకుడూ ఏపీసీసీ అధ్యక్షుడు అయ్యారు. ఇక తెలంగాణ ఏర్పాటుతోనే పొన్నాల లక్ష్మయ్య (మున్నూరు కాపు)కు చాన్స్ దక్కింది. ఆ తర్వాత తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా ఉత్తమ్ కుమార్ రెడ్డి, రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఈసారి తెలంగాణలో గౌడ్ సామాజిక వర్గానికి చెందిన నాయకుడికి అవకాశం వచ్చింది. ముందుంది మహా స్థానిక సమరం కాంగ్రెస్ ప్రభుత్వం ఉండగా టీపీసీసీ చీఫ్ కావడం అంటే మామూలు మాటలు కాదు. మహేష్ గౌడ్ కు ఇప్పుడు ఆ అరుదైన అవకాశం దక్కింది. అయితే, అదే ఇప్పుడు ముళ్ల కిరీటం కూడా. పదేళ్ల పాటు అధికారానికి దూరంగా ఉండడంతో తెలంగాణలో కాంగ్రెస్ క్యాడర్ బాగా బలహీనపడింది. అప్పట్లో ఎమ్మెల్యేలే కాదు.. ద్వితీయ శ్రేణి నాయకులూ పార్టీని వీడి వెళ్లిపోయారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చింది కాబట్టి మళ్లీ కాంగ్రెస్ లోకి వస్తుంటారు. ఇది సహజమే. అయితే, పదేళ్లుగా అంటిపెట్టుకున్న కార్యకర్తలకు న్యాయం చేయడంతో పాటు కొత్తవారితో సమతూకం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఇక మరో ముఖ్య సంగతి స్థానిక సంస్థల ఎన్నికలు. జీహెచ్ఎంసీనీ కొట్టాలి.. 2009 తర్వాత గ్రేటర్ హైదరాబాద్ లో కాంగ్రెస్ జెండా ఎగురలేదు.

## ఆతిశీ మార్లేనా సింగ్

ఆతిశీని ఒక ప్రాంతానికే పరిమితం చేయలేం. ఆమె ప్రోగ్రెసివ్ పర్సన్. అందుకనే నిజమైన ఇండియన్ గా ఆతిశీని చెప్పొచ్చు. ఉత్తర భారతంలో బలమైన ప్రభావం చూపే కులం ఆనవాళ్లను ఆమె దగ్గరకు రానీయలేదు. ఆతిశీది పంజాబీ నేపథ్యం ఉన్న తోమర్ రాజపుత్రుల వంశం. అయితే, తన పనితీరే తన సమాధానం అనేది ఆమె లక్షణం. అందుకే ఇంటి పేరు వాడుకోరు. ఆతిశీ.. రైతు.. విద్యావేత్త.. ఆతిశీ తల్లిదండ్రులు త్రిప్తా వాహి, విజయ్ కుమార్ సింగ్ లు ఢిల్లీ యూనివర్సిటీలో ప్రొఫెసర్లు. వారిది టీచింగ్ నేపథ్యం కావడంతోనో ఏమో.. ఆతిశీ కూడా బోధనా రంగంలో కొన్నాళ్లు కొనసాగారు. ఆతిశీ కూడా ఉన్నత చదువులు చదివారు. హిస్టరీ డిగ్రీ పూర్తి తర్వాత స్కాలర్ షిప్ తో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీకి వెళ్లి మాస్టర్స్ డిగ్రీ చదివారు. ప్రఖ్యాత రోడ్స్ స్కాలర్ గా అదే విశ్వవిద్యాలయంలో 'ఎడ్యుకేషనల్ రీసెర్చ్' విభాగంలో రెండోసారి మాస్టర్స్ పట్టా అందుకున్నారు.

## తెర మీదకు కొత్త కార్పొరేషన్

యువగళం పాదయాత్ర సమయంలో మాజీ సైనికులకు హామీ ఇచ్చారు. ఇప్పుడు మాజీ సైనికుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నారు. జగన్ తెచ్చిన చట్టానికి దండేసి దండం పెడుతున్న చంద్రబాబు ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లో అధికారంలోకి వచ్చిన తర్వాత మాజీ సైనికుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని నారా లోకేష్ యువగళం పాదయాత్ర లోనే మాజీ సైనికులు హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే మాజీ సైనికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చామని మంత్రి నారా లోకేష్ అన్నారు. యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తానని మంత్రి నారా లోకేష్ ఇటీవల స్పష్టం చేశారు. ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని, ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలను త్వరలోనే నెరవేరుస్తామని మంత్రి నారా లోకేష్ అన్నారు. యువగళం పాదయాత్రలో మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో చేసిన ఆర్థిక విధ్వంసం కారణంగా ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి కొంచెం సమయం పట్టినా ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చుతామని, అందులో ఎవ్వరికి ఎలాంటి అనుమానాలు అవసరం లేదని మంత్రి నారా లోకేష్ అన్నారు. రుషికొండ కాటేజీల కూల్చివేత, దొంగ చేతికి తాళం ఇస్తారా?, రోజా మాజీ ఓఎస్ డి అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే మాజీ సైనికుల కోసం కొత్తగా కార్పొరేషన్ ఏర్పాటు చేయడానికి క్యాబినెట్ ఆమోదం తెలపడం సంతోషంగా ఉందని మంత్రి నారా లోకేష్ వివరించారు. గత వైసీపీ ప్రభుత్వం తీరును వ్యతిరేకిస్తూ టీడీపీ నాయకుడు నారా లోకేష్ యువగళం పాదయాత్ర చేపట్టిన విషయం తెలిసిందే. ఆ సమయంలోనే తమకోసం ప్రత్యేకంగా ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మాజీ సైనికులు నారా లోకేష్ కు వినతిపత్రం సమర్పించారు.

## పవన్ పోరాట యోధుడు

చంద్రబాబు మాట్లాడారు. తనను అరెస్టు చేసినప్పుడు పవన్ కళ్యాణ్ హైదరాబాద్?నుంచి వస్తుంటే జగన్ విమానాన్ని క్యాన్సిల్ చేశారని సీఎం చంద్రబాబు తెలిపారు. విమానం లేకపోయినా పవన్ బై రోడ్డు వచ్చారని గుర్తు చేశారు. నందిగామలో పవన్ రాకుండా రోడ్డును మూసేస్తే అక్కడే పడుకున్నారని చెప్పారు. పవన్ కళ్యాణ్ నిజమైన పోరాట యోధుడంటూ ప్రశంసించారు చంద్రబాబు. పవన్ కళ్యాణ్ రాజకీయాలకు ఒక ఆశయం కోసం వచ్చారని తెలిపారు. ప్రజలు గెలవాలి.. రాష్ట్రం పునర్నిర్మాణం కావాలని పవన్ కళ్యాణ్ కోరాడని గుర్తు చేశారు. మూడు పార్టీలు ఎన్నికల సమయంలో ఎటువంటి గ్యాప్ లేకుండా పని చేశాయన్నారు. పురందేశ్వరి పొత్తుకు అనేక విధాలుగా కృషి చేశారని చంద్రబాబు తెలిపారు. కేంద్రంలో మనం అనుకున్న ప్రభుత్వం లేకపోతే వెంటిలేటర్?పై ఉన్న ఆంధ్రాను కాపాడటం కష్టమయ్యేదని సీఎం చంద్రబాబు అన్నారు. వైఎస్సార్?సీపీ చేసిన అవకతవకలు చూసి మంత్రులు కూడా ఆశ్చర్యపోతున్నారన్నారు. కేంద్రం ఇచ్చిన డబ్బులను దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. ఎటువంటి పొరపాట్లు జరగకుండా పనిచేశాం కాబట్టి ఇంత గెలుపు వచ్చిందని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రజలు మెచ్చుకునే విధంగా మన నడవడిక ఉండాలని చంద్రబాబు సూచించారు. ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం రాష్ట్రానికి ఏం చేసింది అనేది ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని దిశానిర్దేశం చేశారు. త్వరలో విశాఖ రైల్వే జోన్?కు శంకుస్థాపన చేస్తానని కేంద్రమంత్రి హామీ ఇచ్చారని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఎమ్మెల్యేలు ఒక విజన్ డాక్యుమెంట్స్ సిద్ధం చేసుకోవాలన్నారు. 2047 నాటికి పేదరికం అనేది ఉండకూడదని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. గత ప్రభుత్వం 10 లక్షల కోట్లు అప్పులు చేసిందని మండిపడ్డారు. కేంద్రం ఇచ్చే సహకారంతో మనం ముందుకు పోవాలని దిశానిర్దేశం చేశారు. 20 లక్షల ఉద్యోగాలు యువతకు ఇచ్చే విధంగా ఎన్డీఏ ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. వాలంటీర్లను వాడకుండా ప్రభుత్వ యంత్రాంగంతో ఒకే రోజు 100 శాతం పెన్షన్లు పంపిణీలు చేస్తున్నామని గుర్తుచేశారు.

## త్వరలో ఏపీలో జమిలి ఎన్నికలు ?

చెప్పుకుంటున్నారు. అలాగే త్వరలోనే సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తామని.. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు, యువతకు నిరుద్యోగ భృతి అందజేసేలా ప్లాన్ చేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. దీన్ని బట్టి చూస్తే జమిలి ఎన్నికలకు సిద్ధమవుతున్నట్లుగా చంద్రబాబు కనిపిస్తోంది. మరొకసారి జనసేన టిడిపి బిజెపి కాంబినేషన్లో విజయం ఖాయమని నమ్ముతున్నారు. ఇక వైసిపి మాత్రం ఇప్పటికే జగన్ చేసిన కొన్ని మంచి పనుల వల్ల జిల్లాల పర్యటనలలో కూడా భారీగానే రెస్పాన్స్ లభించింది.. త్వరలోనే ముఖ్య నేతలతో కూడా సమావేశం కాబోతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కొన్ని జిల్లాలకు అధ్యక్షులతో పాటు పార్టీలో కొంతమందిని నియమించారు. ఒకవేళ జమిలి ఎన్నికలు జరిగితే కచ్చితంగా ప్రజా తీర్పు తమకి అనుకూలంగా ఉంటుందని వైసీపీ నేతలు భావిస్తున్నారు. అలాగే గతంలో ఇచ్చిన నవరత్నాలు, వాలంటరీ వ్యవస్థ, రేషన్ వ్యవస్థ ,వరద సమయంలో దగ్గరుండి మరి కూటమి ప్రభుత్వానికి హెచ్చరిస్తూ పని చేయించడం.. ఇవే కాకుండా ఇతరత్రా అంశాలు కూడా ఏపీ ప్రజలలో చాలా బలంగా ఉన్నాయని అందుకే ముందస్తు ఎన్నికలకు కూడా పార్టీ సిద్ధంగా ఉందంటూ తెలియజేస్తున్నారట.

## బాలినేని రాజీనామా లేఖా బాణం!

సముదాయించడంతో వెనక్కుతగ్గారు. ఇప్పుడు మాత్రం రాజీనామా చేసేశారు. ఈ సందర్భంగా అధినేత జగన్ కు రాసిన లేఖలో తీవ్రమైన విమర్శలు చేశారు. దివంగత వైఎస్ కు అత్యంత సన్నిహితుడైన బాలినేని.. జగన్ హయాంలోనూ రాజకీయాలు చేసిన బాలినేని.. తనకు వైసీపీలో ఏం నచ్చలేదో స్పష్టం చేశారు. ఇదీ రాజీనామా లేఖ.. 'కొన్ని కారణాల రీత్యా వైఎస్ఆర్ కాంగ్రెస్ కు, పార్టీ సభ్యత్వానికి రాజీనా చేస్తున్నాను.. రాష్ట్రం ప్రగతి పథంలో వెళ్తే కచ్చితంగా రాజకీయాలకు అతీతంగా అభినందిస్తాను. ప్రజా శ్రేయస్సే రాజకీయాలకు కొలమానం కదా? విలువలను నమ్ముకున్న నేను ఐదు సార్లు ప్రజాప్రతినిధిగా, రెండు సార్లు మంత్రిగా పనిచేశాను. ఆ తృప్తి ఉంది. కొంత గర్వంగా కూడా ఉంది. రాజకీయాలు వేరు, బంధుత్వాలు వేరు.. వైఎస్ కుటుంబానికి సన్నిహితుడినే అయినా, జగన్ మోహన్ రెడ్డి రాజకీయ నిర్ణయాలు సరిగా లేనప్పుడు ఎలాంటి మోహమాటాలకు పోకుండా అడ్డుకున్నా. అంతిమంగా ప్రజా తీర్పును ఎవరైనా హుందాగా తీసుకోవాల్సిందే.. నేను ప్రజా నాయకుడిని. ప్రజల తీర్పే నాకు శిరోధార్యం.. రాజకీయాల్లో భాష గౌరంగా హుందాగా ఉండాలని నమ్మే నికార్సైన రాజకీయం నేను చేశాను.. కారణం లక్షల మంది ప్రజలు మనల్ని ఆదర్శంగా తీసుకొనప్పుడు అన్ని విధాలా విలువలను కాపాడాల్సిన బాధ్యత మనదే.. రాజకీయాలకు అతీతంగా ఏ పార్టీ వ్యక్తి నా దగ్గరకు వచ్చినా శక్తి మేరకు సాయం చేశాను. అందరికీ ధన్యవాదాలు" అని రాసుకొచ్చారు. భాషనే ఎత్తిచూపిన బాలినేని.. బాలినేని వైసీపీ అనుసరించిన రాజకీయ విధానాలను విమర్శిస్తున్న నేపథ్యంలో.. భాష గురించి లేఖలో ప్రస్తావించారు. వైసీపీ ప్రభుత్వం ఉండగా ఏపీలో భాష విషయంలో మంత్రులు, నాయకులు పరిధి దాటి వ్యవహరించారన్న విమర్శలు ఉన్నాయి.

## భారీ ఆందోళన

పార్టీ జాతీయ స్థాయి ఆందోళనకు పిలుపునిచ్చింది. అన్ని రాష్ట్రాల్లోనూ ధర్నాలను నిర్వహిస్తోంది. దేశ రాజధానిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎన్ఎస్‌యూఐ ప్రతినిధులు రవ్‌నీత్ సింగ్ బిట్టు ఇంటి వద్ద బైఠాయించారు. ఆందోళన చేపట్టారు. అదే సమయంలో పార్టీ సీనియర్ నేత అజయ్ మాకెన్.. రవ్‌నీత్‌పై ఢిల్లీలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. బిట్టుతో పాటు వేర్వేరు సందర్భాల్లో రాహుల్ గాంధీపై ఘాటు పదాలతో విమర్శలు గుప్పించిన మరికొందరు బీజేపీ నాయకుల పేర్లను కూడా చేర్చారు. వైసీపీ లీడర్స్ కు నోరు ఎలా వస్తుందో తెలీదు, ఇంత కష్టపడుతుంటే ?, పవన్ కల్యాణ్ దీనికి కొనసాగింపుగా ఏపీలో ప్రదేశ్ కాంగ్రెస్ అధినేత్రి వైఎస్ షర్మిల.. విజయవాడలో ధర్నా చేపట్టారు. పలువురు పీసీసీ నాయకులు ఇందులో పాల్గొన్నారు. రవ్‌నీత్ సింగ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలంటూ షర్మిల డిమాండ్ చేశారు.


## కమిషనర్‌ను కలిసిన శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ వ్యవస్థాపకులు జాస్తి శ్రీనివాసరావు



**మండపేట టౌన్ విశ్వంవాయిస్ న్యూస్ :** మునిసిపల్ కమీషనర్ గా బాధ్యతలు చేపట్టిన రంగారావు ను మండపేట ఏడిద రోడ్లోనూతనంగా ఏర్పాటు చేస్తున్న శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ వ్యవస్థాపకులు జాస్తి శ్రీనివాసరావు నేడు మర్యాదపూర్వకంగా కలిశారు . కమిషనర్ ఛాంబర్ లో ఆయన ను కలిసి దుశాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ వ్యవస్థాపకులు మీడియాతో మాట్లాడుతూ నేడు మున్సిపల్ కమిషనర్ గా మండపేట బాధ్యతలు చేపట్టిన రంగారావు చిన్నప్పటి నుండి ఒకే స్కూల్లోనే కాలేజీలోని చదువుకుని ఈరోజు తన మిత్రుడు రంగారావు మండపేట మున్సిపల్ కమిషనర్ గా మండపేటకు రావడం చాలా ఆనందంగా ఉందని జాస్తి శ్రీనివాసరావు పేర్కొన్నారు. అదేవిధంగా గతంలో 2019 లో మండపేటలో మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టి మండపేట మున్సిపాలిటీ ప్రథమ స్థానంలో పేరు తెచ్చిన వ్యక్తి రంగారావు అని అన్నారు. అటువంటి వ్యక్తి మళ్లీ మండపేటకు తిరిగి కమిషనర్ గా బాధ్యతలు చేపట్టడం పట్ల శ్రీనివాస్ రావు హర్షం వ్యక్తం తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు,గురు స్వామి మేడిశెట్టి సూర్య భాస్కర్ రావు,ఆలయ కార్యదర్శి మండిపూడి చంద్రశేఖర్, ఆలయ కమిటీ సభ్యులు పామిడిపల్లి నానాజీ, మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన రంగారావుకు శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులుఅందరూ అభినందనలు తెలిపారు.

### అరసం నేత సీనియర్ జర్నలిస్ట్ పడాల వీరభద్రరావు

## మృతి బాధాకరం



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్ర శ్రీ ప్రింటర్స్ అధినేత, ఎర్రబాట సంపాదకులు, అల్లూరి జీవిత చరిత్రను వెలికి తీసిన వారు, భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు పడాల రామారావు కుమారుడు స్వర్గీయ పడాల వీరభద్ర రావు అనారోగ్యంతో మరణించడం చాలా బాధాకరం.. 1983 నుంచి వారు మంచి మిత్రులు మా పార్టీ సిపిఐ ఎంఎల్ ప్రజాసంఘాలుకు సుపరిచితుడు, అలాగే వారికి అన్ని రాజకీయ పార్టీలతో ప్రత్యేకమైన అనుబంధం ఉంది స్థానిక పత్రికల నిర్వహణలో మంచి అనుభవా జ్ఞానులు, మంచి వ్యక్తిత్వం గల వారు అల్లూరి సీతారామరాజు యువజన సంఘం జాతీయ అధ్యక్షులుగాను సీనియర్ జర్నలిస్ట్ కోస్తా సమయం దినపత్రిక సంపాదకులు అరసం నేత దేవంగా సంక్షేమ సంఘ నేత అనేక సేవలు అందిస్తూ వారు ఆరోగ్యంతో మంగళవారం రాత్రి 7 గంటలకు మరణించడం చాలా బాధాకరం వారి మృతికి నివాళులర్పిస్తున్నాను వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను అని జిల్లా నాయకులు,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ,ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆకుల వెంకటరమణ ఆన్నారు.

### భద్రాచల నియోజకవర్గ అభివృద్దే

## కాంగ్రెస్ పార్టీ ధ్యేయం



భద్రాచలం , విశ్వం వాయిస్ న్యూస్ : భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ పేర్కొన్నారు. భద్రాచలం విచ్చేసిన ఆయన ముందుగా శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం భద్రాచలంలోని పలు సమస్యలపై అధికారులతో మాట్లాడారు. భద్రాచలం రామాలయ అభివృద్ధి కోసం నిధులు విడుదల చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం జీవో విడుదల చేసిందని , భద్రాచలం గోదావరి కట్టను పటిష్ట పరిచే విధంగా అధికారులతో కార్యచరణ రూపొందిస్తున్నామని, భద్రాచలం నుండి వెంకటాపురం వరకు రోడ్లను పటిష్ట పరిచేందుకు నిధులను విడుదల చేయడం జరిగిందని , అంతేకాకుండా భద్రాచలం స్మశాన వాటిక అభివృద్ధికి కూడా నిధులు మంజూరు చేయడం జరిగిందని , ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలం వచ్చినప్పుడు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఎంపీ నాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంధాలయ చైర్మన్ భోగాల శ్రీనివాసరెడ్డి , టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాండ్ర నరసింహారావు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బలుసు నాగ సతీష్ , మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాసమల్ల రాము, ఎన్.ఎస్.యూ.ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, భూక్య రంగ, దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ నాయకులు లంక శ్రీనివాస్, దర్శి సాంబశివరావు, ఉబ్బ వేణు, సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షులు పిలక వెంకటరమణారెడ్డి, బూర్గంపాడు మండల నాయకులు భజన సతీష్, మాజీ జెడ్పిటిసి బట్ట విజయ్ గాంధీ, మహిళా కాంగ్రెస్ నాయకులు రూపదేవి తదితరులు పాల్గొన్నారు.

గురువారం/19/సెప్టెంబర్/2024
www.viswamvoice.com
విశ్వం వాయిస్


# ఎడిటర్ వాయిస్

## చరిత్రపుటల్లో ఓ కమ్యూనిస్టు యోధుడు

బ్రిటిష్ సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో పన్నుల నిరాకరణోద్యమానికి కేంద్రమైన గుంటూరు జిల్లా పెద నంది పాడులో 1910లో ధనిక భూస్వామ్య కుటుం బంలో జన్మించారు కొల్లా వెంకయ్య. కృష్ణయ్య, రత్నమ్మ దంపతులకు ఆరుగురు సంతానంలో కొల్లా వెంకయ్య పెద్ద కుమారుడు. 1921-%22లో పర్వతనేని వీరయ్య నాయకత్వంలో జరిగిన పన్నుల నిరాకరణోద్యమ ప్రభావంతో జాతీయోద్యమంలోకి ఆకర్షితుల య్యారు. పన్నెండేళ్ల వయస్సులో వెంకయ్య పెదనాన్న కొడుకు గోవిందు, ఆయన కుమారుడు పాపయ్య శాంతి సేనలో చేరారు. పెదనందిపాడు గ్రామంలో ఆజానుబాహుడు దాసరి సుబ్బయ్యశెట్టి, లావు వెంకటసుబ్బయ్యలు శాంతి సేనకు ముందు నిలిచేవారు. 1921లో శాంతి సేన ఆధ్వర్యంలో పుసులూరులో పెదనందిపాడు పరిసర ప్రాంత గ్రామ అధికారులు సభ జరిపి తమ పదవులకు రాజీనామా చేశారు. పెదనందిపాడు గ్రామ కరణం సరికా సీతారామయ్య రాజీనామా చేయగా, గ్రామస్తులు ఆయనను పల్లకీలో ఊరేగించారు. ఆ సభకు వెంకయ్య వెళ్లారు. పెదనందిపాడు ఫిర్కా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌ను గ్రామస్తులు సాంఘిక బహిష్కరణ చేశారు. ఈ ఉద్యమ సమయంలో రైతులే మాల, మాదిగలను ప్రోత్సహించి చెరువులో నీరు ముంచుకునేటట్లు చేశారు. అప్పటి నుంచి ఈ ప్రాంతంలో మార్పు కొనసాగింది. గ్రామం చివరలో ఉన్న సారా దుకాణాన్ని మూయించారు. వారు మహాత్మాగాంధీ ప్రబోధించిన అంటరానితనానికి, మద్యపానానికి వ్యతిరేకంగా, హిందూ- ముస్లిం ఐక్యత కోసం పెద్ద ఎత్తున ప్రచారం చేశారు.1948-51 వరకు సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి మైదాన ప్రాంతం నుంచి ఆ ఉద్యమానికి సహాయ సహకారాలు అందించడానికి ఏర్పడిన కమిటీకి కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. జిల్లాలో చివుకుల శేషశాస్త్రి, దండా నారాయణస్వామి, కొనికి లక్ష్మీనారాయణ వంటి రైతు నాయకులను కాల్చి చంపుతున్న రోజులవి. ఆ కాలమంతా కొల్లా వెంకయ్య అజ్ఞాత జీవితం గడిపారు. అప్పటికే ఆయన జిల్లాలో గుర్తింపు పొందిన నాయకుడు. రహస్య జీవితమంతా చాలా గడ్డుగా నడిచింది. రాత్రిపూట రైతుల కొట్టాల్లోనూ, పగలు పొలాల్లోనూ గడిపారు. ఆ రోజుల్లో కమ్యూనిస్టులకు రక్షణ ఇవ్వటం ప్రాణ సంకటంగా ఉండేది. కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం కోసం వెంకయ్య గ్రామగ్రామాన కాలినడకన నడిచి ఉద్యమాన్ని నిర్మించారు.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

## 19,20 తేదీల్లో నగరంలో మహిళా కమిషన్ ఛైర్పర్సన్ ప్రకటన

**ప్రత్యేక మహిళా జైలును సందర్శన**

**జిల్లా స్త్రీ శిశు సంక్షేమ అధికారి కె విజయ కుమారి ప్రకటనలో వెల్లడి**



**రాజమహేంద్రవరం విశ్వం వాయిస్ న్యూస్:** ఎన్.సి డబ్ల్యూ ఆదేశానుసారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ ఆధ్వర్యంలో రాష్ట్రీయ పోషణ్ మా కార్యక్రమం 19, 20తేదీలలో రాజ మహేంద్ర వరంలో నిర్వహిం చనున్నట్లు ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్పర్సన్ గజ్జల వెంకట లక్ష్మి హాజరవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. పర్యటనలో భాగంగా ప్రత్యేక మహిళా జైలును సందర్శిం చనున్నట్లు తెలిపారు. రాజమహేంద్రవరం పర్యటనలో భాగంగా మహిళల నుంచి ఆర్ అండ్ బి అతిథి గృహంలో అర్జీలను స్వీకరిం చనున్నట్లు తెలిపారు.

రాజమహేంద్రవరం పట్టణానికి సంబంధించిన బాధిత మహిళల ఫిర్యాదులు స్వీకరించుటకు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు 19.09.2024 గురువారం మ. 03.00 -04.00 వరకు 20.09.2024 శుక్రవారం మ.02.00 - 03.00 వరకు మహిళా కమిషన్ ఛైర్పర్సన్ అంద బాటులో ఉంటారని, కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మహిళా కమిషన్ కార్యాలయ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపారు.

## పర్యాటక అవార్డులకు దరఖాస్తుల స్వీకరణకు

# చివరి తేదీ సెప్టెంబర్ 22

**38 విభాగాల నుంచి 41 అవార్డులకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది - కలెక్టర్ పి ప్రశాంతి**





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 27వ తేదీన అవార్డులు అందజేసేందుకు వీలుగా 2023- 24 సంవత్సరానికి అవార్డులు పొందడానికి అర్హులైన పర్యాటక సంబంధిత రంగాల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి తెలియజేసారు. మంగళవారం విశ్వకర్మ జయంతి వేడుకల సందర్భంగా పర్యటక రంగం అభివృద్ధిలో భాగంగా జిల్లాలో ఆసక్తి ఉన్న వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి వివరాలు తెలియ చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా మొత్తం 38 విభాగాల నుంచి 41 అవార్డుల కోసం ఆసక్తి ఉన్న వారు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తులను ఏపీ టూరిజం వెబ్ సైట్ %ఝఝ.ఖజూశీబతీఅంఎ.స్త్రశీజ.అఅ% నుంచి డౌన్ లోడ్ చేసుకుని పూర్తి చేసిన తర్వాత ఎపి టూరిజం అథారిటీ, 5వ ఫ్లోర్, స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, ఆటోనగర్, విజయవాడ చిరునామాకు ఈ నెల 22లోగా అందజేయాలన్నారు. ఉత్తమ హోటల్ (5 స్టార్, 4 స్టార్, 3 స్టార్), ఉత్తమ బడ్జెట్ హోటల్, బెస్ట్ వే సైడ్ ఎమినిటీస్, ఉత్తమ హరిత హోటల్, ఉత్తమ పర్యావరణ అనుకూల హోటల్, ఉత్తమ థీమ్ ఆధారిత రిసార్ట్, హోటల్లో ని ఉత్తమ రెస్టారెంట్, ఉత్తమ థీమ్ రెస్టారెంట్, ఉత్తమ స్టాండ్-అలోన్ రెస్టారెంట్, ఉత్తమ చెఫ్, ఉత్తమ చెఫ్ (ఆంధ్రా వంటకాలు), ఉత్తమ స్టాండ్-ఒంటరి కన్వెన్షన్ సెంటర్, బెస్ట్ యూనిక్ టూరిజం ప్రాజెక్టు, టూరిస్టు డెస్టినేషన్ యొక్క ఉత్తమ పౌర నిర్వహణ (పట్టణ ప్రాంతాలు,.గ్రామీణ ఆంధ్రప్రదేశ్ లోని ప్రాంతాలు), పర్యాటకాన్ని ప్రోత్సహించే ఉత్తమ జిల్లా (కలెక్టర్), ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ బీచ్, ఉత్తమ టూరిస్ట్ ఫ్రెండ్లీ రైల్వే స్టేషన్, సినిమా షూటింగ్ ఉత్తమ స్థానం, ఉత్తమ పర్యాటక అనుకూల విమానాశ్రయం, బెస్ట్ టూరిస్టు ఫ్రెండ్లీ బస్ స్టాండ్, స్థానిక పర్యాటక ప్రాజెక్టులు, టూరిజం ప్రాజెక్టు యొక్క ఉత్తమ సమగ్ర అభివృద్ధి, ఉత్తమ డొమెస్టిక్ టూర్ ఆపరేటర్, ఉత్తమ ట్రావెల్ ఏజెంట్, ఉత్తమ ట్రావెల్ ఏజెంట్ (బోటింగ్), ల్యాండ్, ఏరో, వాటర్ స్పోర్ట్స్ కోసం బెస్ట్ అడ్వెంచర్ ఇన్బెండ్ టూర్ ఆపరేటర్ (డొమెస్టిక్), అత్యంత వినూత్నమైన ఇన్బెండ్ టూర్ ఆపరేటర్ (దేశీయ), టూరిజాన్ని ప్రమోట్ చేస్తున్న బెస్ట్ ఎమర్జింగ్ ట్రావెల్ కంపెనీ, ఉత్తమ పర్యాటక విద్యా సంస్థ, రచన/ప్రచురణలో శ్రేష్ఠత, ఉత్తమ టూరిస్ట్ గైడ్, ఏపీ టూరిజంపై ఉత్తమ చిత్రం, ఉత్తమ పర్యాటక ప్రమోషన్ కొలేటరల్ పబ్లిసిటీ మెటీరియల్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యొక్క అత్యంత వినూత్న వినియోగం/ఉత్తమ టూరిజం వెబ్సైట్/పోర్టల్ ప్రమోటింగ్, ఆంధ్రప్రదేశ్ కళ, సంస్కృతి ద్వారా పర్యాటక ప్రచారం, ఎపి టూరిజాన్ని ప్రోత్సహించే ఉత్తమ బ్లాగర్/సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్, విభాగాలకు అవార్డులు అందజేయ నున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో పర్యాటక శాఖ రీజినల్ డైరెక్టర్ వి.స్వామి నాయుడు,జిల్లా పర్యాటక అధికారి పి. వెంకటాచలం వున్నారు.

## జూనియర్ కళాశాల విద్యార్థులకు చట్టాలపై అవగాహన

### ముఖ్యథితిగా సిఐ అశోక్ కుమార్





**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్** ప్రతి విద్యార్థి సత్ప్రవర్తనతో ముందుకు నడవాలి లేకుంటే కళాశాల జీవితాన్ని వీడి జైలు జీవితం గడపాల్సి వస్తుందని రామచంద్రపురం సిఐ కె. అశోక్ కుమార్ సున్నితంగా హెచ్చరించారు. బుధవారం ఉదయం జూనియర్ కళాశాల విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. రామచంద్రపురం కృత్తివేంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జాతీయ జూనియర్ కళాశాలలో ఇంచార్జి ప్రిన్సిపాల్ ఏ వీరన్న అధ్యక్షతన జరిగిన అవగాహన కార్యక్రమంలో సీఐ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పోస్కో చట్టం అంటే ఏమిటి,టీనేజ్ వయసులో 18 ఏళ్లు నిండకుండా లైసెన్సు లేకుండా బైక్ నడిపితే వచ్చేటటువంటి అనర్థాలు, అనంతరం చట్టం తీసుకునేటటువంటి చర్యలు గురించి వివరించారు.విద్యార్థి, విద్యార్థులు పూర్తిగా 19 సంవత్సరాల వస్తేనే గాని యుక్త వయస్సు వచ్చినట్లు కాదని చిన్న వయసులో చేసినటువంటి చిన్న చిన్న పొరబాట్ల కారణంగా వివాహమైన తర్వాత ఎదుర్కొంటున్న వేధింపులు తదితర అంశాలపై చర్చించారు. ముఖ్యంగా మత్తు పదార్థాలైనా మద్యం గంజాయికి యువత దూరంగా ఉండాలని లేకుంటే జీవితం సర్వనాశనం అవుతుందని గమనిం చాలన్నారు.ఈ సందర్భంగా తొలుత సీఐ అశోక్ కుమార్ ను జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఏ వీరన్న మరియు పూర్వ విద్యార్థి సంఘం నాయకుడు సిరిగినేడి దుర్గాప్రసాద్ తదితరులు సత్కరించి బొకేతో స్వాగతం పలికారు.ఈకార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పండ్లమొక్కలు నాటిన

# మనం ఆర్ట్స్ అకాడమీ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజమండ్రి నగరంలో పచ్చదనం పెంచేందుకు మొక్కలు నాటుతున్న మనం ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకులు ఇజ్జిన వినోద్ కుమార్ ను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని ఉద్యానశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కె.స్వాతి (ఎడిహెచ్)కోరారు.మనం ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో దామెర్ల రామారావు మెమోరియల్ ప్రభుత్వ ఆర్ట్ గ్యాలరీ రోడ్డులో బుధవారం మనం-పచ్చదనం కార్యక్రమం జరిగింది.ముఖ్య అతిథిగా హాజరైన స్వాతి పండ్ల మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రహ దారివెంట మొక్కలునాటి పెంచితే ఎందరికో నీడను ఇస్తాయని, నగరంలో వాతావరణ సమతుల్యానికి దోహదపడ తాయని అ న్నారు. పండ్ల మొక్కలనునాటి వాటికి ట్రీ గార్డులు కూడా ఏర్పాటు చేయడంఅభినంద నీయమన్నారు.

కార్యక్రమంలో దా మెర్ల రామారావు ఆర్ట్ అకాడమీ కార్యదర్శి పి.వి.ఎస్. కృష్ణారావు, మహిళా గ్రంథాలయ అధికారిణి అబ్బిరెడ్డి చంద్ర పద్మావతి, మనం ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షురాలు ఇజ్జిన నవీన కుమారి, కొవ్వూరు డబ్ల్యూఎస్ఈఎస్ శానిటేషన్ కార్యదర్శి పాపోలు హారిక, మనం ఆర్ట్స్ అకాడమీ సభ్యుడు డాక్టర్ కె.ఎన్.స్వామి (బొబ్బిల్లంక), వరదా వెంకటరత్నం ఆర్ట్స్ అకాడమీ కార్యదర్శి పి.వీరభద్రరావు పాల్గొని పండ్ల మొక్కలు నాటి ట్రీ గార్డులు ఏర్పాటు చేశారు.

## నవభారత లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో టిచర్లు కు సన్మానం

- టిచర్లు భాధ్యతగా వ్యవహరించాలి
- జిల్లా గవర్నర్ లయన్ డా.డి. కోటేశ్వరరావు







**హైదరాబాద్,విశ్వం వాయిస్ న్యూస్:** టిచర్ భాధ్యతగా వ్యవహరించి నప్పుడే విద్యార్థులు ఉన్నతంగా ఎదగుతారని జిల్లా గవర్నర్ లయన్ డా.డి. కోటేశ్వరరావు అన్నారు. లయన్స్ ఇంటే ర్నషనల్ డిస్ట్రిక్ట్ 320 A ఆధ్వర్యంలో నాగోల్‌లో జరిగిన ఉపా ధ్యాయ సన్మాన కార్యక్రమానికి నవభారత లయన్స్ క్లబ్ సిఫార్సు చేసిన ఇద్దరు యోగా టీచర్లు శ్రీమతి సుగుణ, ప్రసాద్‌లను సన్మానించడం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు కేవలం పాఠాలు బోధించడమే కాకుండా, నైతిక విలువలు,జీవన నైపుణ్యాలు పెంపొందించాలన్నారు. చిన్నతనంలో పిల్లలు ఎక్కువగా అను కరించే ప్రయత్నం చేసేది ఉపాధ్యాయుడినే నని చెప్పారు. విశిష్ట అతిథి మాజీ తెలుగు ఉస్మానియా యూనివర్సిటీ ఆచార్య కసిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ పిట్ట కథలతో అలవోకగా టిచర్ ఎలా ఉండకూడదో తెలియజేశారు. గౌరవ అతిథి లయన్ డాక్టర్ జి. మహేంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ వ్యక్తి జీవితంలో గౌరవ స్థానం ఉన్న ఉపాధ్యాయుడు వంకపెట్టలేని విధంగా ఉండాలని కోరారు. భవిష్యత్తు తరాలను తీర్చిదిద్దే ఉపాధ్యాయ విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఉపాధ్యాయులను తీర్చిదిద్దే సంస్థలను సంస్కరించి, బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు అంకితభావం, దయ కలిగి ఉండాలన్నారు. లయన్స్ సురేష్ జగనాని, విహెచ్.వి. సత్యనారాయణ రావు, ఎస్. చన్నా రెడ్డి,ప్రిసైడింగ్ అధికారి సింహం గుర్రం పాండయ్య, ఈవెంట్ చైర్‌పర్సన్ డి.శరత్ చంద్ర బాబు, బండారు, యాదయ్య గౌడ్, పి.స్వరూపారాణి, డా.హిప్నో పద్మా కమలాకర్ ఆచార్య దేవో భవ అంటూ ఉపాధ్యాయులను గౌరవించడం జరిగింది.

## సంఘసంస్కర్త సేవాతత్పరుడు

# మందపల్లి సత్యం


**ప్రధమ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి**



**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ :** దళిత బడుగు బల హీన వర్గాలైన మాదిగ జాతి అభివృద్ధికి మాదిగ సేవా సంఘం, అరుంధతి సేవా సంఘం ద్వారా జీవిం చినంత కాలం నిరంతరం కృషిచేసిన సేవా తత్పరుడు సంఘసంస్కర్త మాదిగ సేవా సం ఘం వ్యవస్థాపక అధ్యక్షులు మందపల్లి సత్యం ప్రథమ వర్ధం తిని నిర్వహించారు. మాదిగలకు, విద్య,ఉద్యోగం సాంఘిక అవస రాలు తదితర అంశాలలో విశేష కృషిచేసిన దళిత పక్షపాతి దివం గత మందపల్లి సత్యం సేవలను కొనియాడారు. పలువురు ఆయ నను గుర్తు చేసుకున్నారు. మాదిగలలో సామాజిక అస మానతలు తొలగించేందుకు ఆయన చేసిన కృషిని ప్రశం సించారు. ఆయన రామచంద్రపురం మండలం మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడిగా,మాజీ కౌన్సిలర్ గా,బ్యాంకు అకౌంటెంట్ గా,జిల్లా గ్రంథాలయం మాజీ సభ్యులుగా,జిల్లా పోలీస్ అడ్వైజర్ బోర్డు మెంబర్ గా,ద్రాక్షారామ భీమేశ్వరాలయ ధర్మకర్తగా విశేష సేవలను అందించారు.ఆయా సేవలను స్మరిస్తూ ఆయన నుండి పొందిన ప్రేమ, అభిమానం, ఆప్యాయతులను, తలచుకుంటూ ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ స్థానిక ఏసు ప్రేమాలయం కమ్యూనిటీ హాల్లో మందపల్లి సత్యం ప్రథమ వర్ధంతిని నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన ప్రేమ విందులో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఏసు ప్రేమాలయం సంఘ పాస్టర్ రెవరెండ్ డాక్టర్ రాజకుమార్,సంఘ నాయకులు మోజస్ విక్సన్,ఖండవిల్లి శ్యాంబాబు,కమల శేషు, రెవరెండ్ పాస్టర్ స్టీవెన్, పాస్టర్ సునీల్ కింగ్, న్యాయవాది గాలింగి చిట్టిబాబు,డాక్టర్ రవికుమార్, లోవరాజు మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

## జనసంచార ప్రదేశంలో అక్రమంగా నిల్వ చేసిన దీపావళి బాణసంచా సామాగ్రి స్వాధీనం

- వ్యక్తిని అదుపులోకి తీసుకున్న జిల్లా పోలీసులు
- లైసెన్సు కల్గిన వారునిబంధలనకు లోబడి బాణసంచా తయారీ లేదా విక్రయాలు చెయ్యాలి
- జిల్లాలో అక్రమంగా బాణసంచా తయారీ, సరఫరా, విక్రయాలు చేసే వారిపై ప్రత్యేక నిఘా
- జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ హెచ్చరిక





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** జిల్లా అంతట దీపావళి మందు గుండు సామాగ్రి స్టోరేజ్ గోడౌన్లు మరియు అమ్మకాలు జరిగే ప్రదేశాలను జిల్లా ఎస్పీ ఆదేశాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన తూర్పుగోదావరి జిల్లా పోలీస్ వారు. ఆకస్మిక తనిఖీలు చేసి, ప్రభుత్వ నిబంధనల ప్రకారము భద్రత చర్యలు తీసు కుంటున్నారా? లేదా అని క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. ఈ పరిశీలనలో భాగంగా గోకవరం పోలీస్ స్టేషన్ పరిధిలో జనసంచార ప్రదేశంలో అక్రమంగా నిల్వ ఉంచిన బాణాసంచా సామాగ్రిని సీజ్ చేసి, ఒక వ్యక్తిని అదుపులోనికి తీసుకోవడం జరిగింది. ఈ సందర్భముగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దీపావళి మందుగుండు సామగ్రి తయారీ, నిల్వ కేంద్రాలు, దుకాణాల వద్ద తీసు కోవలసిన జాగ్రత్తలపై రాష్ట్ర ప్రభుత్వం నిబం ధనలను నిర్దేశించిందని, దానికి అనుగుణంగా మందుగుండు సామగ్రి తయారీ, నిల్వ గోడౌన్లు, దుకాణ దారులకు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి అని, దీపావళి బాణసంచా తయారీదారులకు మరియు విక్రయదారులకు సూచనలు తెలియజేశారు బాణసంచా తయారీదారులు, అమ్మకం దారులు స్టోరేజ్ పాయింట్ కలిగి ఉన్నవారు ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి బాణాసంచా అక్రమంగా తయారీ, సరఫరా, విక్రయాలు చేసే వారిపై ప్రత్యేక నిఘా ఉంచామని , అటువంటి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం అని అన్నారు. జిల్లాలో అనధికారిగా బాణసంచా సామాగ్రి, పేలుడు పదార్థాలు ఇంట్లో నిల్వ ఉంచరాదు. పోలీసు వారి నుండి గాని ఫైర్ డిపార్ట్మెంట్ నుండి గాని ఎటువంటి అనుమతులు పొందకుండా తమ తమ సొంత ఇళ్లల్లో రహస్యముగా డబ్బు ఆశతో మందు గుండు సామాగ్రి తయారు చేస్తున్నారని సమాచారము ఉన్నది, దీని కారణంగా అగ్ని ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉన్నది. ఇటువంటి వ్యక్తులపై పోలీసు వారి నిఘా కొనసాగుతుంది. కావున ఇటువంటి వ్యక్తులు ఎక్కడైనా రహస్యముగా మందు గుండు సామాగ్రి తయారు చేస్తున్నట్లు గాని నిల్వ ఉంచినట్లుగానే సమాచారం ఉన్నచో పోలీసు వారికి వెంటనే 112 కి డయల్ చేసి సమాచారం ఇవ్వాల్సిందిగా కోరుచున్నాము. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచబడును, అట్టి వ్యక్తులపై చట్టరీత్యా చర్య తీసుకుని వారిపై కేసులు నమోదు చేయబడునని ఈ సందర్భంగా ఎస్పీ హెచ్చరించారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ




### గర్భిణీలు పోషకాహారాన్ని తీసుకుంటే పుట్టబోయేల

## పిల్లలు ఆరోగ్యంగా ఉంటారు

**జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారి డిపిఓ డి రాంబాబు**



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్:** గర్భిణీలు పోషకాహారాన్ని తీసుకుంటే పుట్టబోయే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారి డిపిఓ డి రాంబాబు పేర్కొన్నారు.

మండపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు రాయవరం మండలం బుధవారం పసలపూడి గ్రామంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ వి విష్ణుకుమారి ఆధ్వర్యంలో బుధవారం రోజున పోషణ మాసాన్ని పురస్కరించుకొని గర్భిణీలకు సామూహిక సీమంతాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారి డిపిఓ డి రాంబాబు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే నరేంద్ర రెడ్డి మండల పంచాయతీ విస్తరణ అధికారి ఎం శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా పాల్గొని వారు మాట్లాడుతూ గర్భిణీలు పోషకాహారాన్ని తీసుకుంటే పుట్టబోయే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. ఈ మహత్తర కార్యక్రమానికి దాత ప్రగతి రామారెడ్డి పసుపు కుంకుమ చీరలు గాజులు డ్రై ఫ్రూట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పౌష్టిక ఆహారాలతో కూడిన వంటకాలను తయారుచేసి స్టాల్ ఏర్పాటు చేశారు ఈ స్టాల్ ను డిపిఓ పరిశీలించి వంటకాలను రుచి చూశారు. బాలింతలకు పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు. అనంతరం గర్భిణీలకు అట్టహాసంగా శ్రీమంతాలు నిర్వహించి హారతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పసలపూడి గ్రామ సర్పంచ్ కడలి పద్మావతి, పంచాయతీ కార్యదర్శి మల్లిడి నారాయణరెడ్డి, కూటమి నాయకులు నల్లమిల్లి సత్యనారాయణ రెడ్డి, కొవ్వూరి సుధాకర్ రెడ్డి(సుజి), అనుసూరి శ్రీనివాస్, వైద్య సిబ్బంది ఎం ఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీలు, పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

### భారీ ఊరేగింపుతో

## గణపతి నిమజ్జనం



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** స్థానిక నందివాడ వారివీధిలో వజ్రగణపతి ఆలయం శ్రీలక్ష్మి గణపతి నవరాత్రి ఉత్సవాలు,శ్రీ సాయి గణేష్ ఫ్రెండ్స్ సర్కిల్ 23 వ వార్షికోత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం భారీ ఊరేగింపుతోలక్ష్మీగణపతి స్వామివారి నిమజ్జనం ఘనంగా జరిగింది. నగర ప్రముఖులు,మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తొలుత భారీ అన్నసమారాధన జరిగింది. మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, వైసీపీ నాయకురాలు జక్కంపూడి విజయలక్ష్మి,మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు,గుడా మాజీ చైర్మన్ గన్ని కృష్ణ,మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్, ఇన్నీసుపేట కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు చైర్మన్ కోళ్ళ అచ్యుతరామారావు (బాబు), జనసేన సిటీ ఇన్చార్జి అనుశ్రీ సత్యనారాయణ,సీసీసీ చానెల్ ఎండి పంతంకొండలరావు,మాజీ కార్పొరేటర్లు పొలసానపల్లి హనుమంతరావు,గూడూరి రాధిక,పోలువిజయలక్ష్మి, మానే దొరబాబు,గుత్తుల మురళీధర్,ప్రసాదుల హరనాథ్, మంచాల బాబ్జి, ఇసుకపల్లి శ్రీనివాస్, బెజవాడరాజకుమార్, కె.వై.ఎన్ బాబు,బళ్ళ సత్యవతి, రాజమండ్రి చాంబర్ ఆఫ్ కామర్స్ పూర్వ అధ్యక్షుడు దొండపాటి సత్యంబాబు,గాండ్ల,తెలకుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ సంకిస భవానీ ప్రియ, బళ్ళ శ్రీనివాసరావు,శ్రీ ఉమా మార్కండేయస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ఇన్నమూరి దీపు,బీజేపీ నాయకులు బొమ్ముల దత్తు,అడబాల రామకృష్ణారావు,ఇన్నీసుపేట కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు డైరెక్టర్అందనాపల్లిసత్యనారాయణ, గుదే రఘు నరేష్, దూర్వాసుల సత్యనారాయణ, నండూరిసుబ్బారావు,వాసంశెట్టి గణేష్ తదితరులు స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులుఅందుకున్నారు. అన్న సమారాధన అనంతరం ఉత్సవ కమిటీసభ్యులు,చందా సత్రం మాజీ చైర్మన్ ,మాజీ కార్పొరేటర్ వాకచర్ల కృష్ణ, సూర్యకుమారి దంపతులచే ఉద్వాసన కార్యక్రమం జరిగింది. అనంతరం భారీఊరేగింపుతో,మేళతాళాలు,తీన్మార్ ,యువత నృత్యాలతో గణపతి విగ్రహాన్ని గోదావరి నదిలో నిమజ్జనంచేశారు. కార్యక్రమంలో శ్రీసాయి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు,వాకచర్ల భరత్ ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు పాల్గొన్నారు.

## మహానేత సీతారాం ఏచూరికి సిఐటియు ఘన నివాళి

**కార్మిక వర్గ శ్రేయస్సు కై జీవితాన్ని అంకితం చేసిన యోధుడని కొనియాడిన సిఐటియు నాయకులు**




**కాకినాడసిటీ, విశ్వరాయిస్ న్యూస్ :** కార్మికుల వర్గ శ్రేయస్సు కై జీవితాన్ని అంకితం చేసిన యోధుడు సీతారాం ఏచూరి అని సిఐటియు నాయకులు కొనియాడారు. బుధవారం ఉదయం కాకినాడ జిల్లా పరిషత్ సెంటర్ లో సిఐటియు కాకినాడ నగర కమిటీ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి సంస్మరణ సభ నిర్వహించారు. సిఐటియు నగర కన్వీనర్ మలక వెంకట రమణ అధ్యకతన జరిగిన ఈ కార్యక్రమంలో సిఐటియు అఖిల భారత ఉపాధ్యక్షురాలు జి. బేబిరాణి, జిల్లా అధ్యక్షుడు దువ్వ శేషబాబ్జీ లు ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ప్రఖ్యాత జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ విద్యార్థిగా ఎస్ఎఫ్ఐ లో చేరి అభ్యుదయ మార్గంలో పయనించారని తెలిపారు. సిపిఎం లో వివిధ స్థాయిల్లో నాయకుడుగా ఎదిగిన ఏచూరి 2015 నుండి అఖిల భారత ప్రధాన కార్యదర్శి గా ఉన్నారన్నారు. 2005 నుండి 17 వరకు 12 సంవత్సరాల పాటు రాజ్యసభ లో ప్రజావాణి వినిపించారన్నారు. దేశంలో జరిగిన కార్మిక, రైతాంగ పోరాటాలకు అండగా నిలిచారన్నారు. అంతర్జాతీయంగా కమ్యూనిస్టు, సోషలిస్టు, వర్కర్స్ పార్టీలతో సత్సంబంధాలు కలిగిన గొప్ప మార్క్సిస్టు మేధావి ఏచూరి అని కొనియాడారు. దేశంలో మతోన్మాద శక్తులను నిలువరించి దేశ సమైక్యత, సమగ్రతల కోసం ఏచూరి తపన పడ్డారన్నారు. ఏచూరి పిలుపు తో ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిస్తూ మతసామరస్యం పాటించాలని, లౌకిక వాదాన్ని కాపాడుకోవాలన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు వి. సత్యనారాయణ, పెన్షనర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. సత్తిరాజు, మెడికల్ రిప్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి. వెంకట్రావు తదితరులు మాట్లాడుతూ సీతారాం ఏచూరి గొప్ప అధ్యయనశీలి అన్నారు. దేశం ఒక గొప్ప నేతను కోల్పోయిందన్నారు. దేశంలో అనేక మంది పేదలకు ఉపయోగపడుతున్న గ్రామీణ ఉపాధి హామీ పథకం రూపకల్పన లో ఏచూరి కీలకపాత్ర పోషించారన్నారు. దళితులపై అన్యాయం జరిగిన సందర్భాల్లో ఏచూరి స్వయంగా హాజరై బాధితులకు అండగా నిలబడ్డారని తెలిపారు. ఉన్నత విద్యావంతుడైన ఏచూరి కి జీవితంలో ఎన్నో అవకాశాలు ఉన్నా కార్మిక వర్గ శ్రేయస్సు కోసం జీవితాన్ని అంకితం చేసిన యోధుడని కొనియాడారు. వారి ఆశయాల సాధనకు నేటి తరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు ఎం. రమణమ్మ, జ్యోతి, నీరజ, విజయ, రమ, ఆశా యూనియన్ నాయకులు భారతి, పద్మావతి, సత్యవేణి, రాజేశ్వరి, తులసి, ఉమ, మెడికల్ రిప్స్ యూనియన్ నాయకులు వర్మ, చరణ్, సుబ్రహ్మణ్యం, అయ్యప్ప, ప్రసాద్ , అప్పారావు, ఖాదర్, జిజిహెచ్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ నాయకులు సిహెచ్. విజయ్ కుమార్, ఆర్. రమేష్, తలుపులమ్మ, రవి, మంగ, జనార్ధన్, మెస్ వర్కర్స్ యూనియన్ నాయకులు అనపర్తి ఏడుకొండలు, పోర్ట్ యూనియన్ నాయకులు కుమార స్వామి, ఆటో యూనియన్ నాయకులు నురుకుర్తి ప్రకాశరావు, నక్కా కృష్ణ, టాటా మ్యాజిక్ యూనియన్ నాయకులు కె. సత్తిబాబు, గూడ్స్ ఆటో యూనియన్ గుండుబోగుల శ్రీనివాస్, మున్సిపల్ క్లాప్ వాహన డ్రైవర్స్ యూనియన్ నాయకులు సంతోష్, ఇస్మాయిల్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.జి. సూరిబాబు, నగర అధ్యక్షుడు ఎ. సంజయ్, ఆవాజ్ కన్వీనర్ ఇబ్రహీం, అర్బన్ హెల్త్ సెంటర్ నాయకులు జివివి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. సిఐటియు నగర కో కన్వీనర్ పలివెల వీరబాబు వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ సెంటర్ లో కొంతమంది బాటసారులు, వాహనదారులు ఆగి ఏచూరి చిత్రపటం వద్ద పుష్పాలు ఉంచి నివాళులు అర్పించారు.




## రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో గురుకుల విద్యార్థినులకు ప్రధమస్థానం

**రాజోలు విశ్వంవాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థినులు రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో సత్తా చాటారు.సబ్ జూనియర్ కేటగిరిలో కే.మంజుల ప్రధమస్థానం సాధించి బంగారు పతకం సాంధించింది.అలానే యన్.జెస్సికా ద్వితీయ స్థానం సాధించి రజత పతకం సంధించారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయిని పి.రత్న కుమారి మాట్లాడుతూ పవర్ లిఫ్టింగ్ లో రాష్ట్రస్థాయిలో రెండు బంగారు పతకాలను గెలుచుకున్న సందర్భంగా ఇరువురు విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు పోలిశెట్టి గణేష్,తాడి సహదేవ్,చింతా ప్రసాద్,అడబాల జానకి రామ్,మాజీ విద్యార్థి నాయకులు దేవా రాజేంద్ర ప్రసాద్ తో పాటు పాఠశాల ప్రిన్సిపాల్ టి.లలిత కుమారి ఇతర అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామం పరిశుభ్రంగా ఉండాలి


**పీఓ అపూర్వ భరత్**




**చింతూరు డివిజన్, విశ్వంవాయిస్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛభారత్ కార్యక్రమం లో భాగంగ మంగళవారం చింతూరు డివిజన్లోని పరిసరాల పరిశుభ్రత కోసం స్వచ్ఛభారత్ కార్యక్రమం ప్రారంభించి 10 సంవత్సరాల అవుతున్న సందర్భంగా ఐటీడీఏ కార్యాలయం నుండి చింతూరు మెయిన్ సెంటర్ వరకు చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్ స్వచ్ఛభారత్ ర్యాలీనీ జెండా ఊపి ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం చింతూరు మెయిన్ సెంటర్లో వివిధ పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులతో, వివిధ కార్యాలయాలకు సంబంధించిన అధికారులతో సిబ్బందితో స్వచ్ఛ భారత్ కొరకు అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్ మాట్లాడుతూ పారిశుధ్య కార్యక్రమాలు, మన కార్యాలయాలు, మన పరిసర ప్రాంతాలు స్వచ్ఛందంగా నిర్వహించుకునే విధంగా స్వచ్ఛభారత్ కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రతి గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు ఎక్కడికి అక్కడ అందరం కలిసి స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దాలని ఆయన కోరారు, ప్రతి గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాలు నిర్వహించి మన గ్రామాలు, మన వీధులు మన ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచే విధంగా అందరం కలిసి కలిసికట్టుగా పారిశుధ్య కార్యక్రమాలు ఏర్పాటు చేసుకొనే బాధ్యత మన అందరిపై ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం ఈనెల 17వ తారీకు నుండి అక్టోబర్ రెండో తారీకు వరకు ప్రతి మండలంలో, ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అమల ఎంపీడీవో రవికుమార్ వివిధ పాఠశాల లకు సంబంధించిన ఉపాధ్యాయులు, విద్యార్థులు, వివిధ కార్యాలయాలకు సంబంధించిన అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### సమగ్ర శిక్షాభియాన్ ఒకేషనల్ ఎడ్యుకేషన్‌పై

## టీవోటి శిక్షణ కార్యక్రమం



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** నేషనల్ అకాడమీ అఫ్ కన్స్ట్రక్షన్ అడ్వాన్స్ స్కిల్స్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ బొమ్మూరు నందు, నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారి సౌజన్యంతో శిక్షకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జరిగిందని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ సహాయ సంచాలకులు జున్నూరు రాజు తెలియ చేశారు. సోమవారం న్యాక్ కార్యాలయంలో శిక్షకులు మూడో రోజు శిక్షణ కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందర్భంగా సహాయ సంచాలకులు వివరాలు తెలియ చేస్తూ,న్యాక్ ఆధ్వర్యంలో విద్యార్థులకి శిక్షణ అంద చేసే "శిక్షకులకు శిక్షణ" కార్యక్రమం సోమవారం నుంచి ప్రారంభించినట్లు తెలిపారు. . ఈ శిక్షణా కార్యక్రమానికి వివిధ జిల్లా నుండి 50 మంది ఒకేషనల్ ఎడ్యుకేషన్ ట్రైనర్ లు హాజరైనట్లు తెలిపారు. ఎలక్ట్రానిక్స్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ ద్వారా,సమగ్ర శిక్షా అభియాన్ లోని, ఒకేషనల్ ఎడ్యుకేషన్ ఇన్ స్ట్రక్టర్ లకు, ఫీల్డ్ టెక్నీషియన్-అదర్ హోమ్ అప్లియన్సెస్ జాబ్ రోల్ నందు శిక్షకులని శిక్షణ తరగతులని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

### నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడమే

## జేసిఐ లక్ష్యం

**జేసిఐ 54 వసంతాలు వేడుకలో వక్తలు.. ముఖ్య అతిధులుగా హాజరైన ఎమ్మెల్యే ఆదిరెడ్డి, గన్ని**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొం దించడంలో జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ (జేసిఐ) ప్రధాన భూమిక పోషిస్తుందని పలువురు వక్తలు హితవుపలికారు. స్థానిక లా హాస్పిన్ లో జేసిఐ 54వ వసంతాల వేడుకలు, జేసిఐ ఇండియా డైమండ్ జూబ్లీ వేడుకలు ఘనంగా జరిగాయి. రాజమండ్రి జేసిఐ ప్రెసిడెంట్ లచ్చిరెడ్డి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు), కీ నోట్ స్పీకర్ గా టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ జె సీ ఐ రాజమండ్రి తన 55 సంవత్సరాల సేవా వారసత్వంలో మరో మైలురాయిని దాటిందని చెప్పడానికి చాలా సంతోషిస్తునని అన్నారు. జేసి ఐ అనేది యువ నాయకులను మరియు చురుకైన పౌరులను శక్తివంతం చేసే ప్రపంచ సంస్థ అని కొనియాడారు. నాయకత్వం, సామాజిక బాధ్యత మరియు స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహిస్తూ 100 దేశాలకు పైగా ఉనికి ఉందన్నారు. శాశ్వత సానుకూల మార్పును సృష్టించడం మరియు బలమైన సమాజ సంబంధాలను నిర్మించడంపై జేసిఐ దృష్టి పెట్టిందన్నారు. 100 దేశాలలో ఉనికిని కలిగి ఉన్న జేసీ ఐ నాయకత్వాన్ని పెంపొందించడంలో, సామాజిక బాధ్యతను ప్రోత్సహించడంలో మరియు స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. రేపటి ప్రపంచాన్ని తీర్చిదిద్దే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడమే లక్ష్యంగా జె సి ఐ యొక్క మిషన్ లోతుగా కృషి చేస్తోందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. గన్ని కృష్ణ మాట్లాడుతూ విశేషమైన అంకితభావాన్ని కనబరిచిన అసాధారణ వ్యక్తులను సత్కరించే కార్యక్రమంలో తాము కూడా భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందన్నారు. శ్రేష్ఠత, పట్టుదల, సమాజ సేవకు ప్రతీకగా నిలిచే ఈ సాధకులను జేసీఐ రాజమహేంద్రవరం అవార్డులతో గుర్తించడం గర్వకారణమన్నారు. ఈ గ్రహీతలలో ప్రతి ఒక్కరూ తమ రంగంలో చెరగని ముద్ర వేశారని పేర్కొన్నారు.

**పలువురికి పురస్కారాలు... సత్కారాలు :** జేసిఐ రాజమండ్రి పలువురిని ఘనంగా సత్కరించింది. వివిధ రంగాల్లో విశేష కృషి సేవలు అందించిన వారికి పురస్కారాలు అందచేసి...సత్కారించారు. అత్యుత్తమ సీనియర్ సిటిజన్ అవార్డు అశోక్ కుమార్ జైన్, గంధం నాగ సుబ్రహ్మణ్యం మెమోరియల్ అవార్డు మొండెపు ప్రసాద్, ఔట్ స్టాండింగ్ ఎంటర్ప్రెన్యూర్ అవార్డు ఆనంద స్వరూప అడవాని, ఔట్ స్టాండింగ్ పబ్లిక్ సెర్వెంట్ అవార్డు పి బాపిరాజు, ఔట్ స్టాండింగ్ యంగ్ పర్సన్ అవార్డు రచన జైన్, ఔట్ స్టాండింగ్ కమల్ పత్ర అవార్డు చల్లా విజయ రామారావు (జేసీఐ రాజమండ్రి), ఔట్ స్టాండింగ్ కమల్ పత్ర అవార్డు (జేసీఐ రాజమండ్రి పెరల్స్) కీర్తిలకు అందచేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి జేసిఐ సభ్యులు పాల్గొన్నారు.

### నిత్యావసర ధరల నియంత్రణకు కమిటీ తగిన

## సిఫార్సులు చేయాలి

**సీజన్ల వారి డిమాండు ఆధారంగా పంటలు వేసే విధానంలో క్రమబద్ధీకరణ ఉండాలి : కలెక్టరు ప్రశాంతి**




**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** నిత్యవసర ధరల నియంత్రణకు అధికార యంత్రాంగం చేపట్టే చర్యలపై అధికారులు కార్యాచరణ సిద్ధం చెయ్యాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు. బుధవారం కలక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో ధరల పర్యవేక్షణ,స్థిరీకరణ మరియు నియంత్రణ కమిటి సమావేశం జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి అధ్యక్షత నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, జిల్లాలో ఏ ఏ సీజన్లలో ఏ కూరగాయలు పండించడం జరుగుతోంది, ఎంత వరకు ఉత్పత్తి వొస్తోంది అనే వివరాలు నెల వారీగా గణాంకాలను ఖచ్చితంగా సేకరించి అధ్యయనం చేయాలని ఆదేశించారు. ప్రతీ నెల వారీగా నిత్యావసర వస్తువుల డిమాండు, దిగుబడి, వినిమయం ఆధారంగా మార్కెట్ లో అందుబాటులో ఉన్న కూరగాయలు , ఇతర నిత్యావసర సరుకుల ధరల పై దృష్టి పెట్టాలని,నివేదిక అందచేయాలని కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. మార్కెట్ లో ప్రీమియం, మీడియం, సాధారణ కేటగిరి లను అనుసరించి కూరగాయలు అందుబాటులో ఉంటాయని, వాటిని దృష్టిలో ఉంచుకోవాలన్నారు. ప్రతీ వారం కమిటి సమావేశం నిర్వహించే క్రమంలో దళారుల ప్రమేయాన్ని నియంత్రించడం పై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. అందులో భాగంగా మూడు అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి ఆమేరకు నియంత్రణ పద్ధతులు అమలు చేయాల్సి ఉంటుందన్నారు. రైతుకు అయ్యే ఉత్పాదక వ్యయం – రైతు గిట్టుబాటు ధర, హోల్ సేల్ వ్యాపారం వద్ద లభించే ధర – మార్కెట్ లో ధర లు, బహిరంగ మార్కెట్ లో జరిపే అమ్మకాల ధరలు పై నివేదిక కు అనుగుణంగా ప్రతి నెలా నివేదిక అందచేయాలని పేర్కొన్నారు. తద్వారా వినియోగదారునికి నిత్యావసర వస్తువుల సహేతుకమైన ధరలకు అందుబాటులోకి తీసుకుని రావడం సాధ్యం అవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. పెద్ద మార్కెట్ ప్రాంతంలో రైతులు ప్రతి రోజూ ఉదయం కూరగాయలు, ఆకు కూరలు అమ్మకాలు జరుతున్నట్లు సభ్యులు కలెక్టర్ దృష్టికి తీసుకుని రావడం ద్వారా, వారికి ఒక అనువైన చోట వ్యాపారం చేసుకునే వెసులుబాటు కల్పించాలని సూచించారు. మార్కెట్ యార్డు లేదా మరొక ప్రాంతంలో వారికి స్థలాన్ని కేటాయించి, అక్కడ వ్యాపారం చేసుకునే వెసులుబాటు కల్పించడం పై జాయింట్ కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోరడం జరిగింది. తూకం,కొలతలు విషయం లో తనిఖీలు నిర్వహించాలని లీగల్ మెట్రాలజి అధికారులు తనిఖీలు నిర్వహించాలన్నారు. ఉత్పత్తి తగ్గిందని కూరగాయ ఆకుకూరలు ధరల్లో వత్యాసం లేకుండా నియంత్రణా చర్యలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు సూచించారు. సీజన్ వారీగా పంటలు వేసే విధానంలో క్రమబద్ధీకరణ చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అవసరమైతే ఎక్కడ నుంచి ఎక్కువగా ఏ ఏ కూరగాయలు పంటలు సాగు విస్తీర్ణం ఉందో గుర్తించి, అక్కడ నుంచి కొనుగోలు చెయ్యాల్సి ఉంటుందని, నో లాస్, నో ప్రాఫిట్ విధానంలో వినియోగదారులకు కూరగాయలను అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు,ఆర్డీవో కె ఎల్ శివ జ్యోతి, జిల్లా పౌర సరఫరాల అధికారి పి. విజయ భాస్కర్, డిఎంసి ఎస్ టి రాధిక, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు ఎస్ మాధవరావు, ఎమ్ సునీల్ వినయ్, బి. సుజాత కుమారి,ఏ.దుర్గేష్ , ఎల్ అప్పల కొండ, ఎన్వివిఎస్ మూర్తి, శ్యాముల్ రాజ్, కమిటి సభ్యులు జి. అనంత రావు, టీ. తాతబ్బాయి,పి రాంబాబు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ జవ్వర్, ఉల్లిపాయలు హోల్ సేల్ మార్కెట్ ప్రతినిధి, రైతులు, జిల్లా స్థాయిధరల నియంత్రణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కేంద్ర కార్యాలయంలో జనవాణి కార్యక్రమం

- పాల్గొన్న కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం
- కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల





**మంగళగిరి, విశ్వం వాయిస్ న్యూస్:** అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలమేరకు మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో ఈరోజు ఉదయం నుంచి కాకినాడ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు పంతం నానాజీ, కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగేళ్ళ ఉదయ్ శ్రీనివాస్ తో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు ,ప్రజలు చెప్పిన సమస్యలను నమోదు చేసుకున్నారు. తక్షణ పరిష్కారం కోసం అవసరమైన సమస్యలను వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో జనసేన లీగల్ సెల్ సభ్యులు, కార్యకర్తలు నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఆవాస్ యోజన గృహాలను ప్రారంభించిన సిటీ ఎమ్మెల్యే కొండబాబు..

**పర్లోవపేట, విశ్వం వాయిస్ న్యూస్:** ఆంధ్ర రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకము ద్వారా నూతనంగా నిర్మించిన 17 గృహాలను శాసనసభ్యులు వనమాడి కొండబాబు మంగళవారం పర్లోవపేట పూలే కాలనీ నందు గృహ లబ్ధిదారులు చేత కొబ్బరికాయ కొట్టి గృహప్రవేశాలు చేయించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ప్రతి పేదవాడు సొంత ఇంటి కల నెరవేర్చాలని ఆశయంతో ప్రధానమంత్రి ఆవాస్ యోజన (అర్బన్ బి ఎల్ సి ) ద్వారా పర్లవపేట పూలే కాలనీ నందు 20 గృహాలు మంజూరు కాగా నేడు 17 గృహాలకు గృహప్రవేశ మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ సంస్థ అధికారులు ప్రాజెక్టు డైరెక్టర్ సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్, డీ ఈ సత్యనారాయణ రెడ్డి, ఏ ఈ రమణారెడ్డి, విగ్నేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు తుమ్మల సునీత రమేష్, మల్లిపూడు వీరు, తుమ్మల కొండలరావు, ఓమ్మి బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.



## అధికారం పోయాకైనా ఆడవాళ్లను అవమానించడం మానుకో జగన్‌రెడ్డి..

### సుంకర పావని



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** ముంబై నటి జత్వానీ కేసులో జగన్ రెడ్డి తన పేరు బయటపడుతుందనే భయంతోనే తన సొంత మీడియా సాక్షిలో మహిళలను కించ పరుస్తూ తప్పుడు రాతలు రాయిస్తు ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ నందుకు నిరసనగా సాక్షి పేపర్లను దగ్ధం చేసి నిరసన తెలిపిన మాజీ మేయర్ & తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి సుంకర పావని తిరుమలకుమార్. ఆనంతరం మీడియాతో మాట్లాడుతు మహిళా సంక్షేమం, మహిళా భద్రత అంటూ గడిచిన ఐదేళ్లు ప్రచారార్భాటాలు చేసిన జగన్మోహన్‌రెడ్డి సొంత పత్రికలో మహిళను తీవ్రంగా అవమానిస్తూ తన నైజాన్ని బయటపెట్టుకుంటున్నాడు. జగన్ రెడ్డి సతీమణి వైఎస్ భారతి రెడ్డి సాక్షి పత్రికకు చైర్ పర్సన్ గా ఉండి సాటి మహిళలను అవమానించడం సిగ్గుచేటు. జత్వానీ కేసులో తాడేపల్లి ప్యాలెస్ లోనే స్క్రిప్ట్ రాసింది వాస్తవం కాదా. అంత పెద్ద సార్ చెప్పారని ఎఫ్ ఐఆర్ నమోదైన గంటలోనే జత్వానీని అరెస్ట్ చేయడానికి ముంబై ఫ్లైట్ ఎక్కానని సస్పెండైన విశాన్ గున్నీ లిఖితపూర్వకంగా ఇచ్చిన వివరణపై ఏం చెబుతావ్ జగన్ రెడ్డీ. జత్వానీని అరెస్ట్ చేయడానికి వెళ్లేందుకు కనీసం డీజీపీ అనుమతి కూడా తీసుకోకుండా ముంబై వెళ్లడం దేనికి సంకేతం. జత్వానీ ఆమె తప్పు చేసినట్టు ఆధారాలు లేవు. అయినప్పటికీ కేసు పెట్టడానికి ముందే ముంబై టికెటక్టు బుక్ చేసుకున్నది వాస్తవం కాదా? పారిశ్రామిక వేత్తను కాపాడేందుకు ఆమెపై ఏపీలో కేసు పెట్టి అధికార దుర్వినియోగానికి పాల్పడింది జగన్ రెడ్డీ కదా అని పావని ప్రశ్నించారు. గత ఐదేళ్లలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేదు నిత్యం మహిళలపై అఘాయిత్యాలు, అత్యాచారాలు జరుగుతూనే ఉండేవి అధికారం పోయాకైనా సరే ఆడ వాళ్లను అవమానించడం మానుకో జగన్ రెడ్డి అంటూ సుంకర పావని హెచ్చరించారు.

## నాణ్యత గల వస్తువులతో అమ్మకం జరపాలి





**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** చింతూరు గ్రామంలో ప్రతి బుధవారం జరిగే వారపు సంతలో గిరిజనులకు విక్రయించే వివిధ రకాలైన వస్తువులు న్యాన్యత గలవి అమ్మాలని చింతూరు ఐటీడీఏ ప్రాజెక్ట్ ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భారత్ వ్యాపారస్తులను తెలియజేశారు. బుధవారం చింతూరు గ్రామంలో జరిగే వారపు సంతలో ప్రాజెక్ట్ అధికారి ఆకస్మికంగా పర్యటించి పరిశీలించడం జరిగింది ముందుగా వ్యాపారస్తులు ఏఏ నిత్యవసర సరుకులు అదేవిధంగా వివిధ రకాలైన సామాగ్రి తీసుకువచ్చి అమ్ముచున్నది ప్రాజెక్ట్ అధికారి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అపూర్వ భారత్ మాట్లాడుతూ ఈ సంతలో గిరిజనులకు విక్రయించే వస్తువులు న్యాన్యత గలవి అమ్మాలని లేనియెడల తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ వారపు సంతలో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. అనంతరం చింతూరులో ఆర్టీసీ బస్టాండ్‌ను ప్రాజెక్ట్ అధికారి పరిశీలించడం జరిగింది ఈ బస్టాండ్ ఆవరణలో ఉన్న జంగిల్ క్లియరెన్స్ చేయించాలని అదేవిధంగా ఈ ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో వివిధ రకాలైన వ్యాపారాలు చేయుటకు కొట్టు గదులు ఏర్పాటు చేసే విధంగా ప్రతిపాదనలు తయారు చేసే సమర్పించాలని సంబంధిత అధికారులను ప్రాజెక్ట్ అధికారి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరంలో గణనాధుని లడ్డు ప్రసాదం కైవసం చేసుకున్న శైలజ

**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఏలేశ్వరం నగర పంచాయతీ ఏలేశ్వరందెబ్బల పాలెం సాయినగర్లో వేంచేసి ఉన్న శ్రీ గణపతి దేవుని లడ్డూలు రికార్డ్ స్థాయిలో వేలం పాటలో అత్యధిక ధర పలికింది. గత పది సంవత్సరాలుగా దెబ్బల పాలెం సాయి నగర్ లో కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో గణనాధునికి నవరాత్రులు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి అనంతరం స్వామి వారికి సమర్పించిన 18 లడ్డూలను వేలంపాట నిర్వహించారు. ఈ వేలంపాటలో పైల శైలజ ఒక లక్ష 8 వేల 700 3 రూపాయలు అత్యధిక ధర పెట్టి గణనాధుని 18 లడ్డులను కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ వేలంపాటలో స్వామివారి లడ్డూలను సొంతం చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఏలేశ్వరంలో దెబ్బల పాలెం సాయి నగర్ లో ఉన్న గణనాధుని మండపం వద్ద రికార్డు స్థాయిలో స్వామి వారి లడ్డూలు వేలంపాటలో ధర పలకడం మరియు మండప వద్ద కూడా జరగలేదన్నారు. శుక్రవారం నాడు స్వామివారి మండపం వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆకాశపు బుల్లియ్య, చల్లా రాము, గోపాలపురం సాయి, నూకపయ్య సతీష్ వై ఆర్ సి, పోలవరపు శ్రీనివాసరావు (బొమ్మల శీను), చింతలపూడి ప్రసాద్, ఓమ్మి చరణ్, పర్వత రమేష్ తదితర కమిటీ సభ్యులు ఉన్నారు.



## ఐటీడీఏలో బాల్య వివాహాలపై రివ్యూ



**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** చింతూరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి అపూర్వభరత్ ఆధ్వర్యంలో బుధవారం డివిజనల్ స్థాయి బాల్య వివాహల నిరోధక కమిటీ రివ్యూ సమావేశం నిర్వహించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరికి తెలియపరిచేలాగా అవగాహన సమావేశాలు నిర్వహించాలని సంబధిత అధికారులను అదేశించారు. బాల్యవివాహాలు చేసుకోవడం వల్ల జరిగే అనర్థాలను గురించి తెలియజెయాలని, ప్రతి శాఖ వారి యొక్క భాగస్వామ్యం ద్వారా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు.ప్రతి గ్రామంలోని అంగన్వాడి మరియు ఆశా కార్యకర్తలు గృహ సందర్శనలు చేసి ప్రతి ఒక్కరికి విషయము తెలియజేయాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డియం అండ్ హెచ్ ఒ పుల్లయ్య మాట్లాడుతూ ఐసిడిఎస్,హెల్త్ సహకారంతో గ్రామాల్లో అవగాహన మెరుగుపడిందని దీనివలన 18 సంవత్సరాలు లోపు జరిగే వివాహాల సంఖ్య తగ్గిందని, ఐటిడిఏ పిఓకు తెలియజేసినారు మరియు ప్రతి గ్రామంలోనూ ఆశ అంగన్వాడీ కార్యకర్తలతో గృహ సందర్శన జరిపిస్తూ ఈ వివాహాలు పట్ల అవగాహనను పెంచుతున్నామని తెలియజేసినారు. వెలుగు ఏపీఎం మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ జరిగే వివో మీటింగ్‌నందు ఈ బాల్య వివాహాలు గురించి అవగాహన సదస్సును నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ వారు కూడా వచ్చి పాల్గొని వారికి అవగాహన కల్పిస్తున్నారని ఈ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకు వెళ్తామని ఐటిడిఏ పిఓకు తెలియజేసినారు. చింతూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ శ్రీమతి విజయ గౌరీ, కార్యక్రమంలో ఏపీఒ సుజాత, ఎంఈఓ లక్ష్మీనారాయణ, ఏపీఎం నాయుడు, స్కిల్ డెవలప్మెంట్ నుంచి దుర్గాప్రసాద్, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ కుమార్, ప్రియాంక, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## ఏచూరి యువతకు ఆదర్శం కావాలి



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** సిపిఎం ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆశయాలు నేటి యువతకు ఆదర్శం కావాలని సిపిఎం మండల కార్యదర్శి పాకలపాటి సోమరాజు పిలుపునిచ్చారు. స్థానిక సిఐటియు అనుబంధ క్వారీ లారీ వర్కర్స్ యూనియన్ కార్యాలయం ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసూరి విద్యార్థి దశ నుండి వామపక్ష పోరాటాలలో తనదైన ముద్ర వేశారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పిల్లా రాంబాబు, రౌతు సత్యనారాయణ, గాంధారపు ఉప్మాకర్ రావు, బూడి జగదీష్, ముప్పిడి శామ్యూల్, చింతపల్లి రాజులమ్మ, పూలమాటి పద్మలత, విజ్జిన మంగ, విప్పర్తి అప్పలకొండ ఉన్నారు.


## వైసీపీ నాయకుడు కబందస్తాల నుండి తన ఆస్తిని కాపాడాలంటూ మహిళ ఆందోళన



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఏలేశ్వరం, మండలంలోని పేరవరం గ్రామంలో మాజీ వైసీపీ నాయకుడు ప్రస్తుత సర్పంచ్ భర్త అయినా బేరి అరవింద్ కుమార్ కబంధ హస్తాల నుండి కోట్ల రూపాయలు విలువ చేసే తమ ఆస్తిని కాపాడాలంటూ బేరి రామ తులసి స్థానిక తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించింది. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ వైఎస్సార్సీపీ నాయకుడు మాజీ సర్పంచ్,ప్రస్తుత సర్పంచ్ వరలక్ష్మి భర్త బేరి అరవింద కుమార్ తన కుటుంబానికి సంబంధించిన కోట్ల విలువైన ఆస్తుల్ని కబ్జా చేశాడని, కనీసం ఇంట్లో అడుగు పెట్టినా చంపుతానని బెదిరిస్తున్నాడని కన్నీటితో ఆవేదన వ్యక్తం చేసింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పేరవరం గ్రామానికి చెందిన భేరి రామ తులసి అనే మహిళ భర్త మృతితో అన్ని భాధ్యతలు తానై కుమారుడు, కుమార్త ను ,ఉపాధి కోసం ఇతర దేశాలకు పంపారు. తనభర్త, మరిది ఉమ్మడి ఆస్తులు పంచుకొని ఎవరి బ్రతుకులు వారు జీవనం సాగించారు. రామ తులసి పిల్లలు వద్ద కొన్నాళ్ళు గడిచిన తర్వాత సొంత ఇంటికి వచ్చేసరికి వైఎస్సార్సీపీ అధికారంలో ఉండగా మరిది భేరి అరవింద కుమార్ రూ 3 కోట్ల విలువైన ఆస్తుల్ని కబ్జా చేశాడు. తమ సొంత ఇంటికి కూడ వెళ్లకుండా రాళ్ళ దాడి చేస్తూ,చంపేస్తామని బెదిరిస్తూ.. తెల్ల కాగితాలపై సంతకాలు చేయమంటూ వేధిస్తున్నాడని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు. కేసులు నాకు కొత్త కాదనీ దిక్కున్న చోట చెప్పుకో మంటున్నాదని బందువులు ఆరోపిస్తున్నారు. వైఎస్ఆర్సీపీ నాయకుడు గతంలో ఓ గంజాయి కేసులో జైలు కెళ్ళి వచ్చాడని, ప్రస్తుతం బైలుపై తిరుగుతున్నాడని ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. తనకు తన కుటుంబానికి న్యాయం చేయాలని తాసిల్దార్ కార్యాలయం పోలీస్ స్టేషన్లోని ఫిర్యాదు చేసింది.

# ఎంత కష్టం.. ఎంత కష్టం..

- మూడేళ్ల క్రితం రోడ్డు ప్రమాదంలో యువకుని తలకు బలమైన గాయం
- ఉన్న ఇంటిని అమ్ముకొని రూ.10 లక్షలతో భర్తకు వైద్యం చేయించిన భార్య
- పాత గాయం ఉత్పన్నం కావడంతో వైద్యానికి మరో ఆరు లక్షలు అవసరం
- దిక్కు తోచని స్థితిలో దాతలు ఆదుకోవాలని వేడుకుంటున్న భార్యాభర్తలు



**మండపేట, విశ్వం వాయిస్ న్యూస్:** ఓ తాగుబోతు మద్యం మత్తులో అతివేగంగా బైకును నడిపి ప్రమాదానికి గురి చేయడంతో ఓ మధ్య తరగతి కుటుంబం రోడ్డున పడింది. తలకు తగిలిన దెబ్బ మూడేళ్ల తర్వాత మళ్లీ రేగడంతో అతని కన్ను కనిపించడం మానేసింది. బ్రెయిన్ లో వాటర్ బెలూన్ పుట్టింది. ప్రైవేట్ ఆసుపత్రిలో పరీక్షలు నిర్వహించగా ఆపరేషన్ కు మరో ఆరు లక్షలు ఖర్చవుతాయని వైద్యులు చెప్పడంతో భార్యాభర్తలిద్దరూ కుదేలయ్యారు. దిక్కు తోచని స్థితిలో ఆపన్న హస్తం కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. ఈ బాధాకర సంఘటనకు సంబంధించి బాధితుల తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని గొల్లపుంత కాలనీలో నివాసముంటున్న మధ్య తరగతి కుటుంబీకులైన చింత కరుణ్ కుమార్, నీలిమ దంపతులిద్దరికీ 2021 మే లో వివాహం జరిగింది. కొత్తగా పెళ్లయిన నవ దంపతులు ఇద్దరు రెండు నెలలపాటు వారి దాంపత్య జీవితాన్ని ఎంతో ఆనందంగా గడిపారు. కుటుంబ పోషణ కోసం కేపీ రోడ్డులోని కుమార్ హార్డ్ వేర్ షాపు (వడ్డీలు కొట్టు)లో భర్త పని చేస్తుండగా, మరో దుకాణంలో భార్య నెల జీతానికి పనిచేస్తుంది. జూన్ 1 న వీరిద్దరూ పని పూర్తయిన అనంతరం ద్విచక్ర వాహనంపై రాత్రి సమయంలో గొల్లపుంత కాలనీలోని తమ నివాసానికి వెళ్తున్నారు. మరో రెండు నిమిషాల్లో ఇంటికి చేరుకుంటామనుకున్న తరుణంలో మద్యం మత్తులో ఓ యువకుడు బైకుతో వారిని బలంగా ఢీ కొట్టి పారిపోయాడు. దాంతో భార్యకు స్వల్ప గాయాలవగా, భర్త తలకు పెద్ద గాయమైంది. రక్తపు మడుగులో ఉన్న తన భర్తను స్థానికుల సహాయంతో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా మెరుగైన వైద్యం నిమిత్తం కాకినాడలోని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. ఆరోగ్యశ్రీ వర్తించదని అక్కడి వైద్యులు చెబుతూ ఆపరేషన్ నిమిత్తం 10 లక్షల రూపాయలు ఖర్చవుతుందన్నారు. తన భర్త ప్రాణాల కంటే ఇల్లు ముఖ్యం కాదని ఉన్న ఇంటిని అయినకాడికి అమ్మేసింది. ఇల్లు అమ్మిన సొమ్ముతో తన భర్త కుమార్‌కు ఆపరేషన్ చేయించి కొద్ది రోజులకు ఇంటికి తీసుకువచ్చింది. అయితే అంతా బాగానే ఉందనుకున్న తరుణంలో మూడేళ్ల తర్వాత పాత గాయం మళ్లీ మొదటికి వచ్చింది. ఉన్నఫలంగా కన్ను వాచి మూత పడిపోయింది. దానికి తోడు జరిగిన విషయాలు గుర్తు రాకపోవడం, తలంతా బండరాయి కట్టినట్టుగా బరువుగా ఉండడంతో ఆందోళన చెందిన నీలిమ వెంటనే తన భర్తను రెండోసారి ప్రైవేటు ఆసుపత్రికి తీసుకువెళ్లింది. వైద్యులు పరీక్షలు నిర్వహించిన అనంతరం కంటి నరం, మెదడులో ఉన్న నరం రెండు కలిసిపోయాయని దాని కారణంగా కన్ను కనిపించడం మానేసిందని వివరించారు. అంతేగాక బ్రెయిన్ లో వాటర్ బెలూన్ వచ్చిందని ఆ బెలూన్ ఆపరేషన్ ద్వారా బయటకు తీయకపోతే రోగి ప్రాణాలకే ప్రమాదం ఉందని వైద్యులు పేర్కొనడంతో భార్య నీలిమ గొల్లుమంది. తాత్కాలిక వైద్యం చేయించి ఇంటికి తీసుకువచ్చిన నీలిమ ప్రాణాపాయ స్థితిలో ఉన్న భర్తను చూసి బోరున విలపిస్తోంది. వైద్యానికి మరో ఆరు లక్షలు ఖర్చు అవుతాయని చెప్పడంతో ఏం చేయాలో పాలుపోని దీనస్థితిలో కన్నీటి పర్యంతమవుతోంది. ఇంకో బాధాకర విషయం ఏమిటంటే నీలిమ ఏడు నెలల గర్భిణి కావడం గమనార్హం. ఈ నేపథ్యంలో తన భర్త ప్రాణాలు నిలబెట్టాలని వేడుకుంటోంది. మానవతా దృక్పథంతో దాతలు స్పందించి తోచిన విధంగా ఆర్థిక సహాయం అందించి అండగా నిలుస్తారనే గంపెడాశతో ఆ కుటుంబం ఎదురుచూస్తోంది. మనసున్న మారాజులు ఈ క్రింది భార్యా భర్తల ఫోన్ నెంబర్లకు ఫోన్ పే గానీ, గూగుల్ పే గానీ చేసి ఆదుకోగలరు 9000619393, 8688670110.

# నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడమే జేసిఐ లక్ష్యం

- జేసిఐ 54 వసంతాల వేడుకలో వక్తలు
- ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే ఆదిరెడ్డి, గన్ని





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ (జేసిఐ) ప్రధాన భూమిక పోషిస్తుందని పలువురు వక్తలు హితవుపలికారు. స్థానిక లా హాస్పిన్ లో జేసిఐ 54వ వసంతాల వేడుకలు, జేసిఐ ఇండియా డైమండ్ జూబ్లీ వేడుకలు ఘనంగా జరిగాయి. రాజమండ్రి జేసిఐ ప్రెసిడెంట్ లచ్చిరెడ్డి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు), కీ నోట్ స్పీకర్ గా టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ జె సీ ఐ రాజమండ్రి తన 55 సంవత్సరాల సేవా వారసత్వంలో మరో మైలురాయిని దాటిందని చెప్పడానికి చాలా సంతోషిస్తునని అన్నారు. జేసిఐ అనేది యువ నాయకులను మరియు చురుకైన పౌరులను శక్తివంతం చేసే ప్రపంచ సంస్థ అని కొనియాడారు. నాయకత్వం, సామాజిక బాధ్యత మరియు స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహిస్తూ 100 దేశాలకు పైగా ఉనికి ఉందన్నారు. శాశ్వత సానుకూల మార్పును సృష్టించడం మరియు బలమైన సమాజ సంబంధాలను నిర్మించడంపై జేసిఐ దృష్టి పెట్టిందన్నారు. 100 దేశాలలో ఉనికిని కలిగి ఉన్న జేసీ ఐ నాయకత్వాన్ని పెంపొందించడంలో, సామాజిక బాధ్యతను ప్రోత్సహించడంలో మరియు స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. రేపటి ప్రపంచాన్ని తీర్చిదిద్దే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడమే లక్ష్యంగా జె సి ఐ యొక్క మిషన్ లోతుగా కృషి చేస్తోందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. గన్ని కృష్ణ మాట్లాడుతూ విశేషమైన అంకితభావాన్ని కనబరిచిన అసాధారణ వ్యక్తులను సత్కరించే కార్యక్రమంలో తాము కూడా భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందన్నారు. శ్రేష్ఠత, పట్టుదల, సమాజ సేవకు ప్రతీకగా నిలిచే ఈ సాధకులను జేసీఐ రాజమహేంద్రవరం అవార్డులతో గుర్తించడం గర్వకారణమన్నారు. ఈ గ్రహీతలలో ప్రతి ఒక్కరూ తమ రంగంలో చెరగని ముద్ర వేశారని పేర్కొన్నారు.

**పలువురికి పురస్కారాలు... సత్కారాలు :**

జేసిఐ రాజమండ్రి పలువురిని ఘనంగా సత్కరించింది. వివిధ రంగాల్లో విశేష కృషి సేవలు అందించిన వారికి పురస్కారాలు అందచేసి...సత్కారించారు. అత్యుత్తమ సీనియర్ సిటిజన్ అవార్డు అశోక్ కుమార్ జైన్, గంధం నాగ సుబ్రహ్మణ్యం మెమోరియల్ అవార్డు మొండెపు ప్రసాద్, ఔట్ స్టాండింగ్ ఎంటర్ప్రెన్యూర్ అవార్డు ఆనంద స్వరూప అదవాని, ఔట్ స్టాండింగ్ పబ్లిక్ సెర్వెంట్ అవార్డు పి బాపిరాజు, ఔట్ స్టాండింగ్ యంగ్ పర్సన్ అవార్డు రచన జైన్, ఔట్ స్టాండింగ్ కమల్ పత్ర అవార్డు చల్లా విజయ రామారావు (జేసీఐ రాజమండ్రి), ఔట్ స్టాండింగ్ కమల్ పత్ర అవార్డు (జేసీఐ రాజమండ్రి పెరల్స్) కీర్తి లకు అందచేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి జేసిఐ సభ్యులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్‌కి టౌన్ హాల్‌చే రూ.5 లక్షలు విరాళం



**కాకినాడ, విశ్వంవాయిస్ న్యూస్:** విజయవాడ వరద బాధితుల సహాయార్థం సీఎం రిలీఫ్ ఫండ్ కి కాకినాడ లిటరరీ అసోషియేషన్ (టౌన్ హాల్) కమిటీ ఇచ్చే అయిదు లక్షలు చెక్కును విరాళంగా ఇచ్చినట్లు కార్యదర్శి పాబోలు చిన్న పున్నయ్య తెలిపారు. కాకినాడ నగర శాసన సభ్యులు శ్రీ వనమాడి కొండబాబుకు ఈ మేర చెక్కును మంగళవారం సాయంత్రం స్థానిక జగన్నాధ పురంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు నిర్వహణలో టౌన్ హాల్ తన బాధ్యతను ఎప్పుడు విస్మరించలేదని అయితే వరదల సమయంలో సర్వం కోల్పోయిన బాధితులను ఆదుకోవాలన్న ఆశయంతో 5 లక్షలు విరాళాల అంద చేయడం పట్ల అభినందించారు. మానవతా దృక్పథంతో కమిటీ సభ్యులు విరాళం అందించేందుకు అందరి సేవను కొనియాడుతూ ఇటువంటి విపత్కర సమయాలలో ప్రతి ఒక్కరు సేవలు అందించాలని ఎమ్మెల్యే కొండబాబు కోరారు. ధన రూపేనా వస్తు రూపేనా ఎవరికి తోచింది వాళ్ళ అందించి బాధితులను ఆదుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని ఆయన చెప్పారు. టౌన్ హాల్ కమిటీ అధ్యక్షులు నానాజీ మాట్లాడుతూ విజయవాడలో వరద విషాదం అందరిని కలచి వేసిందని తమ వంతు సహాయం గా ఐదు లక్షలు ఆర్థిక సహకారాన్ని అందజేశామని చెప్పారు. తాము ఇప్పటికే వ్యక్తిగతంగా పలు సంఘాల ద్వారా విజయవాడ వరద బాధితులకు సేవా కార్యక్రమాలద్వారా సహకారం ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గోలి రఘునాధ్, జాయింట్ సెక్రటరీ వి.వి. సుబ్రహ్మణ్యం (మాస్టారు), ట్రెజరర్ రవిరాజు, కమిటి సభ్యులు బచ్చు శేఖర్, నెక్కంటి శ్రీనివాస్, పెద్దిరెడ్డి సతీష్ లు ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు చెక్కును అందచేసినవారిలో ఈసందర్భంగా జాయింట్ సెక్రటరీ వి.వి.సుబ్రహ్మణ్యం మాస్టార్ మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలలో టౌన్ హాల్ ఎప్పుడు ముందుంటారన్నారు.

# పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన

**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్వచ్ఛతాహి 2024 కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు పసలపూడి గ్రామంలో పారిశుధ్యం పరిశుభ్రత పై గ్రామంలో ఇంటింటికి వెళ్లి పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పంచాయతీ అధికారి (డిపిఓ) డి రాంబాబు పాల్గొన్నారు. ఆయన వెంట ఎంపీడీవో కే నరేంద్ర రెడ్డి, మండల పంచాయతీ విస్తరణ అధికారి ఎం శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి ఎం నారాయణరెడ్డి గ్రామ సర్పంచ్ కడలి పద్మావతి, కూటమి నాయకులు నల్లమిల్లి సత్యనారాయణ రెడ్డి, కొవ్వూరి సుధాకర్ రెడ్డి(సుజి), చింతా తమ్మి రెడ్డి, అనుసూరి శ్రీనివాసు, గ్రామ



పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది ఎం ఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు..

# వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి: సిఐటీయు

- ఐటిడీఏ పీఓకి వినతిపత్రం






**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** చింతూరు డివిజన్ లో ఉన్నటువంటి వాలంటరీలందరు కూడా సిఐటియూ ఆధ్వర్యంలో శ్యామల వెంకటరెడ్డి భవనం నుండి ఐటిడిఏ వరకు భారీ ర్యాలీగా వెళ్లి ఐటీడీఏ ముందు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ వైస్ ఎంపీపీ కొమరం పెంటయ్య. గిరిజన సంఘం జిల్లా నాయకులు సీసం సురేష్ మాట్లాడుతూ ఈ వాలంటరీ వ్యవస్థని గత ప్రభుత్వం తీసుకొచ్చింది. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత వాలంటరీ వ్యవస్థ మీద సరైన సమాధానం చెప్పక వాలంటరీలు ఏం చేయాలో అయోమయంలో ఉన్నారు. వాలంటీర్లకి ఉద్యోగ భద్రత కల్పించాలి. బకాయి వేతనాలు చెల్లించాలి. ఎన్నికల ముందు చంద్రబాబు వాలంటరీ కి ఇచ్చిన హామీను గౌరవ వేతనం 10.వేలు అమలు చేయాలి. బలవంతంగా రాజీనామా చేయించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.రాజీనామా చేసిన వాలంటీర్లు మళ్ళీ తిరిగి వీధిలోకి తీసుకోవాలి.ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ వాలంటరీ వ్యవస్థ ఉండబట్టే వరదలు టైంలో కూడా అలానే కరోనా మహమ్మారి టైంలో కూడా వాలంటరీ వాళ్ళు వాళ్ళ ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించారు అలాంటి వాలంటీర్లను కూటమి ప్రభుత్వం అయినా కొనసాగించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. శ్యామల వెంకటరెడ్డి భవనం (సిపిఎం ఆఫీస్ ) నుండి వాలంటరీ భారీ ర్యాలీ ఐటీడీఏ వరకు ర్యాలీ కొనసాగింది.అనంతరం సమస్యలుతో కూడిన వినతి పత్రాన్ని ఐటిడిఏ పిఓ అపూర్వ భరత్ అందజేశారు అనంతరం ఐటీడీఏ పీవో మాట్లాడుతూ వాలంటరీ సమస్యలన్నీ కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాను వాలంటరీ కి న్యాయం జరిగేలా చూస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి పొడియం లక్ష్మణ్ సిఐటి యు మండల కమిటీ సభ్యులు కారం సుబ్బారావు ఏపీ గ్రామ వార్డ్ వాలంటీర్లు యూనియన్ సిఐటియు అనుబంధ సంఘం చింతూరు మండల కార్యదర్శి కలముల మహేష్. అధ్యక్షులు పోడియం బాబురావు. కోశాధికారి సోడి దుర్గారావు. వి.ఆర్పు రం, కూనవరం, ఎటపాక, వాలంటరీలందరు తదితరులు పాల్గొన్నారు.

# పౌరాణిక సాంఘిక..నటుడుగా..గాయకుడిగా..కవిగా.. పాత్రికేయుడిగా..అధ్యాపకుడిగా..సుబ్బారావు బహుముఖ ప్రజ్ఞాశాలి



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** డాక్టర్ సుబ్బారావు మరిన్ని అవార్డులు సాధించాలి జాతీయ కవితా పోటీలలో టాప్ టెన్ విజేతగా సుబ్బారావు బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ సుబ్బారావు మరిన్ని అవార్డులు సాధించాలని కొత్తపేట శాసనసభ్యులు బండా రు సత్యానందరావు ఆకాంక్షించారు తెలుగుజాతి కీర్తి శిఖరం ఎన్టీఆర్ అనే శీర్షికపై జాతీయ కవితా పోటీల్లో కొత్తపేటకు చెందిన అధ్యాపకుడు పాత్రికేయుడు కవి డాక్టర్ వి వి వి ఎస్ సుబ్బారావు టాప్ టెన్ విజేతగా నిలిచిన విషయం తెలిసిందే సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ శ్రీ శ్రీ కళా వేదిక జాతీయస్థాయిలో తెలుగు జాతి కీర్తి శిఖరం ఎన్టీఆర్ అనే శీర్షికతో కవిత పోటీలు నిర్వహించగా సుబ్బారావు టాప్ టెన్ విజేతగా నిలిచారు దానిని పురస్కరించుకుని ఎమ్మెల్యే సత్యానందరావు సుబ్బారావును ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌరాణిక సాంఘిక నటుడుగా గాయకుడిగా కవి గా పాత్రికేయుడి గా అధ్యాపకుడి గా సుబ్బారావు బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు అలాగే సీనియర్ టిడిపి నాయకులు కె.వి సత్యనారాయణరెడ్డి టిడిపి మండల శాఖ అధ్యక్షుడు కంఠం శెట్టి శ్రీనివాసరావు ప్రముఖ పౌరోహితులు డాక్టర్ పెద్దింటి రామం తదితరులు సుబ్బారావును అభినందించారు.

# 100 కేజీల గంజాయి పట్టివేత



**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు పోలీస్ స్టేషన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో 100 కేజీల గంజాయిని పోలీసులు గుర్తించారు బుధవారం వాహనాలు తనిఖీల్లో భాగంగా చింతూరు పోలీస్ స్టేషన్ ఎదురుగా తనకి నిర్వహిస్తుండగా షిఫ్ట్ కారులో అక్రమంగా 100 కేజీల గంజాయిని తరలిస్తుండడంతో చింతూరు పోలీసులు గుర్తించారు. గంజాయిని అక్రమంగా ఒరిస్సా రాష్ట్రం నుండి మహారాష్ట్రకు తరలిస్తుండగా పోలీసులు గుర్తించి ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు ఈ నిరుతుల్లో మహారాష్ట్రకు చెందిన స్వప్నిల్ అలాగే ఆకాష్ విలాస్ లను పోలీసులు అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి కారును స్వాధీనం చేసుకున్నట్లు చింతూరు ఏ ఎస్పీ పంకాజ్ కుమార్ మీనా తెలిపారు. పట్టుబడ్డ గంజాయి విలువ సుమారు 20 లక్షల పైన ఉంటుందని తెలిపారు అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గంజాయి అక్రమ రవాణా పై 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా చింతూరు సబ్ డివిజన్ నుండి 24 కేసులు నమోదు చేసి 64 మంది నిధులను అరెస్టు చేశామని ఆయన తెలిపారు మొత్తంగా 225 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు సుమారు దాని విలువ ఒక కోటి 13 లక్షల 75 వేల రూపాయలు ఉంటుందని ఆయన వెల్లడించారు ఇకముందు కూడా చింతూరు సభ్యులు నందు ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించి గంజా అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తామని తెలిపారు అంతర్రాష్ట్ర పోలీసుల సమన్వయంతో బయట రాష్ట్రాల్లో ఉన్న గంజాయింతును కూడా పట్టుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో చింతూరు ఎస్సై శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఒమ్మంగిలో కొండ మీద వినాయకుని ఆలయం వద్ద మహా అన్నదానం




**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఒమ్మంగిలో కొండ మీద ఉన్న వినాయకుడి గుడి వద్ద వినాయక గణపతి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా దూప దీప నైవేద్యాలతో విశేష పూజలు అందుకున్న గణనాధుడుని నిమజ్జనం అనంతరం బుధవారం సుమారు 4000 మందికి ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజల సహకారంతో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్న ప్రసాదం స్వీకరించడానికి వచ్చిన భక్తులకు కమిటీ సభ్యులు ఎటువంటి లోటుపాట్లు లేకుండా తగిన ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మామిడి నరసింహమూర్తి,మామిడి ఈశ్వరరావు,పాడిశెట్టి బాబ్జి,మొండి గణపతి, పలివెల సత్తిబాబు, నూలు కృష్ణంరాజు, గిడుతూరి వెంకటరమణ,మర్రి కామేశ్వరరావు,మొండి త్రిమూర్తులు, నూలు దుర్గ, మొండి ఈశ్వరరావు,జక్కా విష్ణు,పలముల నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం బాధితులను అన్ని విధాలా ఆదుకుంటుంది





**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** జనసేన పార్టీ సీనియర్ నాయకులు లింగోలు పండు అమలాపురం రావుల చెరువులో జరిగినటువంటి దీపావళి మందు గుండు సామాగ్రి తయారు కేంద్రంలో పేలుడు వల్ల ధ్వంసమైన ఇళ్లను మరియు కిమ్స్ లో ఈ ఘటనలో గాయపడిన వారిని అమలాపురం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు లింగోలు పండు పరామర్శించారు ఈ సందర్భంగా పండు మాట్లాడుతూ బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఆయన అన్నారు గాయపడిన వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఇటువంటి సంఘటనలు పుణరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన కోరారు ఈ కార్యక్రమంలో వాకపల్లి వేంకటేశ్వరరావు ఇంకా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## భద్రాద్రికొత్తగూడెం కలెక్టరేట్‌లో ఏసీబీ దాడి

- లంచం తీసుకుంటున్న అధికారి అరెస్ట్



**భద్రాద్రికొత్తగూడెం, విశ్వ వాయిస్ న్యూస్ :** కొత్తగూడెం కలెక్టరేట్ లో బుధవారం ఏసీబీ అధికారులు దాడులు చేశారు. లంచం తీసుకుంటున్న అధికారిని రెడ్ హ్యాండెడ్ పట్టుకున్నారు. రూ1లక్ష 14 వేలు లంచం తీసుకుంటున్న హార్టికల్చర్ అధికారి సూర్యనారాయణను పట్టుకున్నారు. డ్రిప్ ఇరిగేషన్ కు సంబంధించిన సబ్సిడీ పొందేందుకు సర్టిఫై చేసేందుకు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. సూర్యనారాయణని అదుపులోకి తీసుకున్న ఏసీబీ డీఎస్పీ రమేష్ దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఏరియా ఆసుపత్రిలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం

**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** స్వచ్ఛతా హీ సేవా 2024. కార్యక్రమం లో భాగంగా బుధవారం నాడు చింతూరు ఏరియా ఆసుపత్రి నందు వైద్యాధికారులు వైద్య సిబ్బంది పరిసరా శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణతో పాటు ఆసుపత్రి పరిసరాలలో ఉన్న చెత్తా చెదారం, చిన్న చిన్న పొదలను తొలగించడం జరిగింది. అనంతరం స్వచ్ఛ భారత్ పై పలువురికి వైద్య సిబ్బంది అవగాహన కల్పించడం జరిగింది. సెప్టెంబర్ 17నుండి అక్టోబర్ 2గాంధీ జయంతి వరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం స్వచ్ఛ భారత్ పై ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమం లో ఏరియా ఆసుపత్రి వైద్యులు డా.భరద్వాజ్, డా.కౌషిక్, డా.హర్ష, డా. జ్యోష్ణ ప్రియ, హెడ్ నర్స్ కుమారి, సిబ్బంది రామశేఖర్, సెక్యూరిటీ, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.





# మైనింగు క్రషర్ బూడిద ఇబ్బందులపై ధర్నా..!

- రోడ్డుపై క్వారీ బూడిద వేసి తడపని వైనం
- బడి పిల్లల అన్నంలోనూ క్వారీ బూడిద
- కళ్ళల్లో, ముక్కులో, నోట్లో క్వారీ బూడిద
- ఇళ్ళల్లో, దుకాణాల్లోనూ అదే బూడిదే
- ప్రజలకు, వాహనాలకు దారి కనిపడని వైనం
- ఒట్టిపోయిన అన్నవరం ఎస్సై భరోసా మాట

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అభివృద్ధి మాటున ఎంతటి విధ్వంసం, ప్రజల ఆస్తి నష్టం, నమ్మక ద్రోహం, స్వార్థం, కడకు ప్రజా జీవనం అస్తవ్యస్తం అవుతుందో అనడానికి సర్వకాల సర్వావస్థల్లోనూ ఒక చక్కటి ఉదాహరణ మైనింగ్ పరిశ్రమ. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం రౌతులపూడి మండలంలోని జరుగుతున్న లాటరైట్, నల్లరాయి మైనింగ్ పరిశ్రమల వలన నిత్యం పలు గ్రామాల ప్రజలు అనేక విధాలుగా నష్టపోతున్న గ్రామాల్లో నానాటికీ ప్రజా వ్యతిరేక ఎక్కువ అవుతోంది. ఎప్పుడూ ఏదో ఒక గ్రామంలో ప్రజల నిరసనలు, ఆందోదనలు వ్యక్తం అవుతూనే ఉన్నాయి. ఈ వరవడిలో శంఖవరం మండలం అన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని కత్తిపూడి అంబేద్కర్ నగర్ ప్రజలు, మండల ప్రజా పరిషత్తు ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం, వ్యాపారులు కలిసి బుధవారం మధ్యాహ్నం 11 గంటలకు ఉద్యమించారు. మైనింగ్ సొత్తును రవాణా చేస్తున్న వాహనాలను పాఠశాల ముందు నిలిపివేసి ధర్నా చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. రౌతులపూడి మండలం సంత పైడిపాల నుంచి శంఖవరం మండలం కత్తిపూడి జాతీయ రహదారి వరకూ సుమారు 33 కిలోమీటర్ల దారి పొడవునా అక్కడక్కడా పడిన గోతులను తమ లారీల్లో సరుకు రవాణా సౌకర్యం నిమిత్తం మైనింగ్ వ్యాపారులే నల్ల రాయి క్వారీ బూడిదతో పూడ్చి చదును చేస్తున్నారు. ఆపై మైనింగ్ కంపెనీల అతి భారీ వాహనాల రవాణాను యధేచ్ఛగా కొనసాగిస్తూ ఉన్నారు. అంతే తప్ప క్వారీ బూడిదపై నీటిని వేసి తడపడం లేదు. ఇదే అసలైన సమస్య. పొడి బూడిద వాహనాల రద్దీ, గాలికి దుమ్ము లేచిపోయి అనేక ప్రమాదాలకు కారణం అవుతోంది. కత్తిపూడి అంబేద్కర్ నగర్ మండల ప్రజా పరిషత్తు ప్రాథమిక పాఠశాల రోడ్డును ఆనుకుని ఉండటం, రోడ్డుకు ఇరువైపులా 20 దుకాణాలు, వందలాది ఇళ్ళు ఆనుకొని ఉండడంతో వీటిపై రోడ్డుపై ఉన్న దుమ్ము, దుమారం లేచి పడుతోంది. జనజీవనం అస్తవ్యస్తం అవుతోంది. ఇంట్లో, వంట్లో, బడిలో, దుకాణాల్లో, ముక్కు, గొంతు, నోరు, చివరకు తినే అన్నంలో ఎక్కడ చూసినా క్వారీ బూడిదే ఉంటోందని, ఊపిరి తిత్తుల సమస్యలను ఎదుర్కొంటున్నామని బడి ముందు ధర్నాలో ఆందోళన కారులు తమ ఆవేదనను వ్యక్తం చేసారు. రోడ్డు గుంతలు, గతుకులపై వేసిన నల్ల రాయి క్వారీ బూడిదను తినకపోవడం వల్ల దుమ్ము లేచి కళ్ళు కనిపించడం లేదని, అలాగే ఎదురెదురుగా వస్తున్న వాహనాలకు దారి కనిపించక ప్రమాదాలు సంభవిస్తూ ఉన్నాయని, బడి ముందు రోడ్డుపై వేగ నిరోధకాలను క్వారీ బూడిదతో కప్పి మైనింగ్ వాహనాల సౌకర్యం నిమిత్తం రోడ్డును సమాంతరంగా చేసేసు కున్నారని, ఆపై వాహనాలను భీతి గొలిపేలా వేగంగా నడుపుతూ ప్రమాదాలకు కారణం అవుతున్నారని గ్రామస్తులు మీడియాకు వివరించారు. ఈ ఆందోళన విషయం తెలుసుకున్న అన్నవరం ఎస్సై వి.కిషోర్ కేవలం 10 నిమిషాల వ్యవధిలో ఆందోళనా సంఘటనా స్థలానికి తన దూతగా కానిస్టేబుల్ను పంపించారు. తాను మైనింగ్ కంపెనీ యజమానులతో మాట్లాడానని, ఈ రోజు మధ్యాహ్నం నుంచే క్వారీ బూడిదను తడిపిస్తామని యజమానులు హామీ ఇచ్చారని తన కానిస్టేబుల్ దూతతో ఎస్సై ఆందోళనకారులకు చెప్పి, ఆందోళనను విరమింప చేసారు. అయితే మధ్యాహ్నం నుంచి రాత్రి 9 గంటలైనా తడిపించ లేదు. దీంతో మైనింగ్ కంపెనీల తరఫున ఎస్సై ఇచ్చిన భరోసా మాట ఒట్టి పోయింది. దీంతో గురువారం ఉదయం నుంచి నిరవధిక ఉద్యమానికి ప్రజలు ఈ రాత్రి నుంచే సన్నద్ధం అవుతున్నారు.

# కోటిపల్లి - నరసాపురం రైల్వేలైన్ నిర్మాణంపై కసరత్తు

- క్షేత్రస్థాయిలో సంపూర్ణ సర్వే చేయండి
- ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** కోటిపల్లి - నరసాపు రం రైల్వే లైన్ ఏలైన్మెంట్ ప్రకారం క్షేత్రస్థాయిలో సంపూర్ణంగా సర్వే చేసి గ్రామాలు మండలాలు వారీగా డివిజన్ స్థాయిలో మ్యాపులతో సహా ఏయే శాఖలకు సంబంధించి ప్రస్తుతం అలైన్మెంట్ లో ఉన్న గ్యాస్ పైప్ లైన్లు వివిధ రహదారులు ఇల్లు భవనాలు వంటి మౌలిక వసతులు తొలగించాల్సి వస్తుందో వాటి పూర్తి వివరాలను సమర్పిం చాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సంబం ధిత అధికారులు ఆదేశిం చారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లో అమలాపురం డివిజన్లోని తాసిల్దార్లు ఆర్డిఓలతో సమావేశం నిర్వహించి రైల్వే లైన్ ఏలైన్మెంట్ ప్రాథమికంగా నిర్వహించిన తొలి సర్వే నివేదికలపై తాసిల్దార్లు ఆర్డీవోలతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైల్వే లైన్ ఏర్పాటుకు అడ్డంకిగా ఉన్నాయో వాటి వివరాలను సర్వే నంబర్లు వారీగా వాటిలో ఉన్న భవనాలు కాలు వలు గ్యాస్ ఆర్డబ్ల్యూఎస్ పైప్ లైన్లు రహదారులు పంట కాలువలు మురు గు కాలువలు మేజర్ ఎలక్ట్రికల్ లైన్లు తదితర వివరాలతో సమగ్రమైన నివేదికను రూపొందిం చాలని రెవెన్యూ, సర్వే అధికారులను ఆదేశిం చారు. ఏ శాఖకు సంబంధించి ఏ యొక్క నిర్మాణాలు అలైన్మెంట్ లో ఉన్నాయో వాటిని పూర్తిగా సర్వే చేసి అవి ఎప్పుడు నిర్మితమయ్యా యి నిర్మాణం విలువ తదితర అంశాలను క్షుణ్ణంగా మ్యాప్లతో సహా రూపొందిం చాలని తదుపరి మరోమారు జాయింట్ కలెక్టర్ అధ్య క్షతన నిర్వహించే సమా వేశంలో విపులంగా చర్చించి ఆయా శాఖలకు సమర్పించడం జరుగు తుందన్నారు అమలాపు రం మండలం లో భట్నవిల్లి కామనగరువు ఇమ్మిడి వరప్పాడు పేరూరు రోళ్ళ పాలెం చింతాడ గరువు, పేరూరు శివారు గ్రామాలు, అల్లవరం మండలంలో బోడస కుర్రు మామిడికుదురు మండలంలో పెదపట్నం నగరం, గెద్దాడ, రాజోలు మండలంలో శివకోడు చింతపల్లి పాలగుమ్మి బి సావరం కడలి శివకోడు మలికిపురం మండలంలో మట్టపర్రు గుడిమెల్లంక, గ్రామాలు రైల్వే లైన్ అలైన్మెంట్ లో ఉన్నా యని ఆయన స్పష్టం చేశారు. పూర్తిస్థాయిలో నివేదిక రూపొందించిన అనంతరం ఏ శాఖకు సంబంధించిన కట్టడాలపై ఆ శాఖకు కూడా నివేదిక సమర్పించాలని ఆదేశిం చారు. ఈ కార్యక్ర మంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషా%శీ%తి, ఆర్డీవోలు జే వి వి సత్యనారాయణ జి కేశ వర్ధన్ రెడ్డి తాసిల్దార్లు పాల్గొన్నారు.

## ఉండేశ్వరపురంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం





**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండలం వుండేశ్వరపురం గ్రామంలో సెక్రటరీ విఠల్ ఆధ్వర్యంలో అంగన్వాడీ సెంటర్లో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడీ పరిసరాలని శుభ్రం చేసి చిన్న చిన్న పొదలను తొలగించడం జరిగింది. అనంతరం స్వచ్ఛభారత్ పై పలువురికి వైద్య సిబ్బంది అవగాహన కలిగించడం జరిగింది. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకూ ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. అనంతరం స్వచ్ఛభారత్పై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్దేశ్వర పురం సెక్రటరీ విటల్, నాగలక్ష్మి, బలరాం, కళ్యాణ్, అనిల్, శ్రీను, హెల్త్ సిబ్బంది ఎం.పద్మ, డి.విజయ, వి.రాణి, బి. వి.ఎల్ విజయకుమారి, అంగన్వాడి సిబ్బంది ఎం. వాణి,ఎం. పార్వతి పాల్గొన్నారు.

## పంచాయతీలో నిధులు గోల్ మాల్

- గత ప్రభుత్వంలో పిర్యాదు చేసినా పటించుకొని అధికారులు,నాయకులు
- రాయవరం మండలం పసలపూడి గ్రామ పంచాయతీలో జరిగిన నిధులు దుర్వినియోగం
- అధికారులపై తక్షణమే విచారణ చేసి చర్యలు చేపట్టాలి
- ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి ఫిర్యాదు



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** 2019 సంవత్సరం నుండి నేటి వరకు పంచాయతీ నిధులు దుర్వినియోగం జరిగిందని పలుమార్లు జిల్లా కలెక్టర్ మరియు అప్పటి ముఖ్యమంత్రి, మంత్రులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన విచారణ జరగక పోవడం ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం జరుగుతూవచ్చిందని, గ్రామంలో జరిగిన అవకతవకలపై విషయాలు అన్నింటిపై ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందని ఒక ప్రకటనలో తెలియచేసారు. అందులో భాగంగా ఈరోజు జిల్లా గ్రామ పంచాయతీ అధికారి వారిని, అమలాపురం విచారణకు పంపడం జరిగిందన్నారు. పంచాయతీ అధికారి విచారణ ఫిర్యాదు దారుడైన చింత అమ్మిరెడ్డి జరిగిన విషయం తెలుసుకుని 2017 సంవత్సరం నుండి పసలపూడి గ్రామపంచాయతీలో ఈరోజు వరకు పనిచేసిన కార్యదర్శులు అందరినీ 22 తేదీ లోపున రికార్డులు సిద్ధంగా ఉంచాలని ఆదేశించించారు.ముగ్గురు వేరే మండలాలు గ్రామపంచాయతీ విస్తరణ అధికారులను ఒక కమిటీగా నియమించి వారికే క్షుణ్ణంగా విచారణ జరిపించి ఈ నెలాఖరకు నివేదిక తయారు చేసి చర్యలు తీసుకోవాలని చెప్పడం జరిగిందని, ఈ విషయాన్ని మీడియా ద్వారా తెలిపారు.ఈ కార్యక్రమంలో రాయవరం మండలం గ్రామపంచాయతీ విస్తరణ అధికారి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి నారాయణరెడ్డి, మాజీ బంగారు రాజేశ్వరి, ప్రస్తుత సర్పంచ్ కడలి పద్మావతి పసలపూడి గ్రామ బిజెపి కార్యకర్తలు మరియు జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలి

- నగరపాలక సంస్థ కమిషనర్ భావన
- కాకినాడలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాల్లో భాగంగా 5కే రన్ నిర్వహణ..







**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్:** పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ దృష్టిసారించాలని కాకినాడ నగరాన్ని స్వచ్ఛంగా.. సుందరంగా తీర్చిదిద్దుకునే బాధ్యత అందరిపైనా ఉందని నగరపాలక సంస్థ కమిషనం అన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పరేషన్, కాకినాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాల్లో భాగంగా రెండో రోజు బుధవారం సాయంత్రం కాకినాడ నగరంలోని 5కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్ర మాన్ని నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ జెండా ఊపి ప్రారంభించారు. పారిశుధ్య మెరుగుకు చేపట్టాల్సిన పలు అంశాలను. అందరినీ ఆలోచింపజేసేలా వివరించారు. పరిశుభ్రతపై అందరూ దృష్టిసారించి ఆరోగ్యకరమైన వాతావరణ కల్పించా లని సూచించారు. ముఖ్యంగా యువత ఈ కార్యకలాపాల్లో యాక్టివ్గా ఉండాలని సూచించారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా 15 రోజుల పాటు నిర్వహిస్తున్నారని, అక్టోబర్ రెండో తేదీన గాంధీ జయంతితో ఈ కార్యక్రమం పూర్తవు తుందన్నారు. ఈ కార్యక్రమం లక్ష్యం సంపూరంగా స్వచ్ఛంగా ఉండడమేనన్నారు. దీ నిలో భాగంగా స్వచ్ఛతాకీ భాగీధారీ, సయార్ స్వచ్ఛతా సేవ, సఫాయిమిత్ర సురక్ష షివిర్స్ ఇలా మూడు థీమ్లలో ఈ కార్యక్రమాన్ని రూపొందించామని తెలిపారు. శ్యామ్ ఇనిస్టిట్యూట్ విద్యార్థులు, హాకీ క్రీడాకారులు, పలువురు విద్నారులు ఆ ఉత్సాహంగా పాల్గొని వివేకానందర పార్కు నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు 5కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కార్యదర్శి ఏసుబాబు వ్యాఖ్యాతగా వ్యవహరించగా, ఎస్ఈ సత్యకుమారి, ఈఈ మాదవి. ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, టీపీఆర్వో శైలజ తదితర అధికారులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమానికి 50 కేజీల బియ్యం వితరణ

- జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో



**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** మండల పరిధిలోని కృష్ణవరం గ్రామంలో వేంచేసి యున్న విఘ్నేశ్వరుని మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిమిత్తం జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆయుర్వేద వైద్యులు డాక్టర్ జమాల్ ఖాన్ 50 కేజీల బియ్యాన్ని వితరణగా అందజేశారు. ఈ మేరకు ట్రస్ట్ సభ్యులు బుధవారం మండపం వద్ద బియ్యం నిర్వాహకులకు అందించారు. ఈ సందర్భంగా జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ జమాల్ ఖాన్ మాట్లాడుతూ అందరి దైవం ఒకటేనని, అందరూ సుఖశాంతులతో ఉండాలని , శాంతిభద్రతలను కాపాడుకోవాలని, సోదర భావాన్ని పెంపొందించుకోవాలని , అందరి సంతోషమే తన సంతోషమని భావిస్తూ ఈ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని డా.జమాల్ ఖాన్ కోరారు. ఈ కార్యక్రమంలో సోయం రామకృష్ణ, గ్రామస్తులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు అరెస్ట్


- భద్రాచలం టౌన్ ఎస్ఐ విజయలక్ష్మి




**భద్రాచలం, విశ్వం వాయిస్ న్యూస్ :** భద్రాచలంతో పాటు చుట్టు పక్కల వరుస బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి ఒక మోటార్ సైకిల్ , సెల్ ఫోన్ ను భద్రాచలం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గాంధీనగర్ సారపాకకు చెందిన అద్దంకి రాఘవన్ , ఇదే ప్రాంతానికి చెందిన కోసల మిథున్ తో పాటు మరో నలుగురు కలిసి నిలిపి ఉంచిన మోటార్ సైకిళ్లను , సెల్ ఫోన్లను దొంగిలించి వాటిని అమ్ముకొని వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తున్నారు. దాంతో బాధితుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తుండగా వీరు దొరికారు. వీరిని రిమాండ్ కి తరలించి పరారీలో ఉన్న వారి గురించి గాలిస్తున్నట్టు టౌన్ ఎస్ఐ విజయలక్ష్మి తెలిపారు. వీరిని పట్టుకోవడంలో సహకరించిన పోలీసులను భద్రాచలం పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంజీవరావు అభినందించారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 39 కేసులు

- జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్




**కాకినాడ క్రైమ్, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఉత్తర్వులు ప్రకారము కాకినాడ జిల్లాలో, రోడ్ యాక్సిడెంట్లను తగ్గించాలనే ఉద్దేశంతో కాకినాడ ట్రాఫిక్ పోలీస్ లువివిధ ప్రాంతాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ 39 కేసులను బుక్ చేయడం జరిగింది. ఈ వాహన తనిఖీలలో భాగంగా, తాగి వాహనం నడిపిన వాహనదారులకు మూడవ స్పెషల్ జ్యూడిషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్, వి.నరసింహారావు (జెఎస్‌సీఎం) కోర్టులో మొత్తం 39 డ్రంక అండ్ డ్రైవ్ కేసులకు శిక్ష ఖరారు చేశారు అందులో ట్రాఫిక్ 1 పోలీస్ స్టేషన్ నుండి - 15 కేసులు, ట్రాఫిక్ 2 పోలీస్ స్టేషన్ నుండి - 24 కేసులు, మొత్తంగా39కేసులు అందులో 39 మందికి కలిపి ఏవిదంగా శిక్ష ఖరారు చేశారు. 17 మందికి 2 రోజుల చొప్పున జైలు శిక్ష, 22 మందికి ఒక్కొక్కరికి రు,10,000/- చొప్పున, మొత్తం రూ. 2,20,000/-) జరిమానా విధించడం జరిగింది.

## కాకినాడలో ఎగ్జిబిషన్ ప్రారంభం



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడలోని ఆనంద భారతి ప్రాంగణంలో బెంగుళూరు ప్యాలెస్ ముఖద్వారంతో శ్రీ దుర్గా ట్రేడ్ ఫెయిర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ను ప్రముఖ ఎగ్జిబిషన్ ప్రముఖ వ్యాపారవేత్త, టీడీపీ నాయకుడు గ్రంధి నారాయణరావు (బాబ్జి) బుధవారం ప్రారంభించారు. ముఖద్వారంగా ఏర్పాటు చేసిన బెంగళూరు ప్యాలస్ ప్యారిస్ సిటీ ఎంతగానో ఆకర్షించింది. కాకినాడ పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు ఈ ప్రదర్శన తిలకించి ఆనందం పొందాలని బాబ్జి ఆకాంక్షించారు. ఈ ప్రదర్శనలో పిల్లలతో పాటు పెద్దలకు ఆహ్లాద పరిచే ఎన్నో రకాల పరికరాలను, వస్తువులను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, జనసేన కాకినాడ సిటీ అధ్యక్షుడు తోట సుధీర్, బిజెపి నగర అధ్యక్షుడు గట్టి సత్యనారాయణ, నాయకులు గుత్తుల రమణ, అమన్ జైన్, బొబ్బిలి గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## మా సమస్యలు పరిష్కరించకపోతే అక్టోబర్ 1నుంచి నిరవదిక సమ్మె చేస్తాం

- సత్యసాయి సిబ్బంది



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** 17 నెలలుగా జీతాలు లేక అవస్తలు పడుతున్న సత్యాసాయి సిబ్బంది రెండు రోజులుగా సమ్మె చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఎస్ ఐ లేకపోవడం వలన సొంత డబ్బుతోనే వైద్యం చేయించుకోవాల్సి వస్తుందని, ఇకనైనా మా జీతాలు మాకు ఇప్పించాలని కోరారు. మా సమస్యలు కూటమి నాయకులకు తెలియజేసామని, అదికారులు గాని కాంట్రాక్టర్లు గాని పట్టించు కోవడం లేదని మాకు న్యాయం జరగకపోతే అక్టోబర్ 1నుంచి నిరవదిక సమ్మె చేస్తామని తెలియ జేశారు.

# అందాల ఐషా సైకిల్ రైడ్



తెలుగు ప్రేక్షకులకు రామ్ చరణ్ తో కలిసి చిరుత సినిమాతో పరిచయం అయిన ముద్దుగుమ్మ నేహా శర్మ. తెలుగు ప్రేక్షకులకు రామ్ చరణ్ తో కలిసి చిరుత సినిమాతో పరిచయం అయిన ముద్దుగుమ్మ నేహా శర్మ. మొదటి సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకోవడంతో ఆ తర్వాత బ్యాక్ టు బ్యాక్ టాలీవుడ్ లో ఆఫర్లు వచ్చాయి. కానీ అవి పెద్దగా ఆడక పోవడంతో తక్కువ సమయంలోనే టాలీవుడ్ కి నేహా శర్మ దూరం అయింది. అయినా ఏమాత్రం నిరుత్సాహం వ్యక్తం చేయకుండా సినిమా ఇండస్ట్రీలో ప్రయత్నాలు చేస్తూనే వచ్చింది. హిందీలో నేహా శర్మ కి పలు సినిమాల్లో నటించే అవకాశాలు దక్కాయి. ఇప్పటికీ హిందీలో నేహా శర్మ సినిమాలు, సిరీస్ లకు సంబంధించిన షూటింగ్స్ జరుగుతున్నాయి. నేహా శర్మ ఇండస్ట్రీలో స్టార్ గా కొనసాగుతున్న ఈ సమయంలో ఆమె సోదరి ఐషా శర్మ బాలీవుడ్ లో అడుగు పెట్టేందుకు ప్రయత్నాలు చేస్తుంది. ఇప్పటికే సోషల్ మీడియా ద్వారా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ బాలీవుడ్ వారి దృష్టిని తనవైపుకు తిప్పుకుంది. ఇప్పటికే ఈ అమ్మడి అందం కు పలు సినిమా ఆఫర్లు వచ్చి ఉంటాయి. కానీ మంచి సినిమాలు చేయాలనే ఉద్దేశ్యంతో వాటిని కాదన్నట్లుగా తెలుస్తోంది. మొత్తానికి ఐషా సోషల్ మీడియాలో రెగ్యులర్ గా చేసే అందాల ఆరబోత ఫోటోలు, ఆమె షేర్ చేసే వీడియోలు నెట్టింట వైరల్ అవుతూనే ఉంటాయి. తాజాగా మరోసారి ఐషా అందమైన ఫోటోలతో వైరల్ అయింది. రెగ్యులర్ గా ఐషా శర్మ స్కిన్ షో చేస్తూనే ఉంటుంది. అయితే ఎప్పుడు ఆమె అందాలు చూపించిన కొత్తగా చూపించే ప్రయత్నం చేస్తుంది. ఈసారి అందమైన ఐషా క్లీ వేజ్ షో చేస్తూ సైకిల్ రైడ్ చేయడం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. పెద్ద టోపీ ధరించి అందాలను చూపిస్తూ ఉన్న ఐషా ఫోటోలను చూస్తూ చూపు తిప్పుకోలేక పోతున్నామని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ముఖ్యంగా ఐషా ముందుకు వంగి సైకిల్ ను పట్టుకుంటే భలే అందంగా ఉందని, క్లీ వేజ్ షో అదుర్స్ అన్నట్లుగా ఉందంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఐషా థైస్ ను ఎక్స్ చేసి కుర్రకారుకి మతి పోగొడుతోంది. ఐషా ఇంత అందంగా ఉన్నా ఇప్పటి వరకు సినిమాల్లో నటించక పోవడం ను కొందరు తప్పుబడుతున్నారు. కచ్చితంగా సోషల్ మీడియాలో ఈ రేంజ్ ఫోటోలకు గాను సినిమా ఇండస్ట్రీ నుంచి పిలుపు వచ్చే ఉంటుంది.




సినీ వాయిస్ CINEMA

# నిర్మాతలకు చుక్కలు చూపిస్తున్న యానిమల్‌బ్యూటీ

యానిమల్ చిత్రంతో బ్లాక్ బస్టర్ అందుకుని అటుపై వరుస చిత్రాలకు సంతకాలు చేసిన త్రిప్తి దిమ్రీ పారితోషికం అమాంతం పెంచేసిందని కథనా లొస్తున్నాయి. చిత్రంతో బ్లాక్ బస్టర్ అందుకుని అటుపై వరుస చిత్రాలకు సంతకాలు చేసిన త్రిప్తి దిమ్రీ పారితోషికం అమాంతం పెంచేసిందని కథనాలొ స్తున్నాయి. ఇటీవలే బాడ్ న్యూజ్‌తో మరో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. దీంతో త్రిప్తికి ఎదురే లేకుండా పోయిందని నిర్మాతల్లో గుసగుస వినిపిస్తోంది. ప్రస్తుతం బాలీవుడ్‌లో అత్యంత బిజీ నటీమణులలో ఒకరిగా మారిన త్రిప్తీ ఇప్పుడు తన పారితోషికాన్ని రూ.10 కోట్లకు పెంచినట్టు తెలుస్తోంది. బ్యాడ్ న్యూజ్ కోసం రూ. 6 కోట్లు అందుకున్న ఈ బ్యూటీ ఇప్పుడు అమాంతం 4 కోట్లు పెంచి మొత్తంగా 10కోట్లు డిమాండ్ చేస్తోంది. త్రిప్తీ ఇంటి ముందు క్యూ అంతకంతకు పెరుగుతోంది. దీంతో డిమాండ్‌కి తగ్గట్టే పారితోషికాన్ని అమాంతం పెంచేసిందని తెలిసింది. గ్లామర్ షో పరంగా ఎలాంటి అభ్యంతరాలు లేకపోవడంతో త్రిప్తీ చుట్టూ నిర్మాతలు క్యూ కడుతున్నారని కూడా గుసగుస వినిపిస్తోంది. ప్రస్తుత లైనప్ చూస్తే ఆశ్చర్యపోవాల్సిందే. త్రిప్తీ ఇటీవల వరుసగా సీక్వెల్ సినిమాల్లో నటిస్తోంది. భూల్ భూలైయా 3, ధడక్ 2 ఇప్పటికే లైన్‌లో ఉన్నాయి. బ్లాక్ బస్టర్ ఫ్రాంఛైజీ నుంచి ఆషిఖి 3లోను నటిస్తోందని కథనాలొచ్చాయి. విక్కీ విద్యా కా వో వాలా వీడియో ఇప్పటికే కన్ఫామ్ అయింది. ఇతర ప్రాజెక్ట్‌లు చర్చల దశలో ఉన్నాయి. త్రిప్తి ప్రస్తుతం అడ్వాన్సుల రూపంలో భారీ మొత్తాలను అందుకుంది. వాటిని రియల్ వెంచర్లలో పెట్టుబడులుగా పెడుతోంది. ఇటీవలే బాంద్రాలో ఖరీదైన అపార్ట్ మెంట్ ని కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే.

# సన్నీలియోన్‌తో ప్రభుదేవా 'పెట్టా రాప్' గిలిగింతలే



ఈ జంట నడుమ కెమిస్ట్రీ, డ్యాన్సింగ్ స్టైల్ ప్రేక్షకులను కట్టిపడేస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు. బాలీవుడ్ సంచలనం సన్నీ లియోన్ చార్ట్ బస్టర్ సింగిల్స్ తో కుర్రకారు హృదయాలను దోచుకుంది. ఇప్పుడు దిగ్గజ కొరియోగ్రాఫర్ ప్రభుదేవాతో కలిసి పెట్టా రాప్ అనే పాటలో తనవైన డ్యాన్సింగ్ విన్యాసాలను ప్రదర్శించేందుకు సిద్ధమవుతోంది. ఈ పాట సెప్టెంబర్ 27న విడుదల కానుందని, అభిమానులకు అదిరిపోయే ట్రీట్‌గా ఉంటుందని తెలుస్తోంది. తాజాగా విడుదలైన సాంగ్ టీజర్‌లో సన్నీలియోన్ తెల్లటి కటౌట్ డ్రెస్‌లో అద్భుతంగా కనిపించింది. ఇండియన్ మైఖేల్ జాక్సన్ ప్రభుదేవాతో సన్నీలియోన్ స్టెప్పులు మరో లెవల్లో ట్రీట్ గా నిలుస్తాయని, స్క్రీన్ ని మరిగించడం ఖాయమని టాక్ వినిపిస్తోంది. ఈ జంట నడుమ కెమిస్ట్రీ, డ్యాన్సింగ్ స్టైల్ ప్రేక్షకులను కట్టిపడేస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ పాట త్వరలో విడుదల సందర్భంగా సన్నీలియోన్ తన ఉత్సాహాన్ని సోషల్ మీడియా ద్వారా తెలియజేసారు. టీజర్ ఆకట్టుకుంది. లెజెండ్ ప్రభుదేవాతో కలిసి ప్రయాణం ఆసక్తికరం.. ఈ పాట కోసం వేచి ఉండండి అని సన్నీ రాసింది. టీజర్ రాకతో ఇప్పటికే ఈ పాటపై అంచనాలు పెరిగాయి. సన్నీలియోన్– ప్రభుదేవా జోడీ సృష్టించబోయే డ్యాన్సింగ్ మ్యాజిక్‌ను చూడటానికి అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రభుదేవా– వేదిక ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్నపెట్టా రాప్ చిత్రానికి ఎస్.జె సిను దర్శకత్వం వహిస్తున్నారు. ఇది మ్యూజికల్ యాక్షన్ కామెడీ మూవీ. ఇందులో వివేక్ ప్రసన్న, భగవతి పెరుమాళ్, కళాభవన్ షాజోన్ ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా, సన్నీ లియోన్ ప్రత్యేక పాత్రలో కనిపించనుంది. పెట్టా రాప్ అనేది ఏ.ఆర్.రెహమాన్ స్వరపరచిన ప్రభుదేవా 1994 చిత్రం ప్రేమికుడు(కాథలన్)లోనిది. పెట్టా రాప్ అప్పట్లో సంచలనం సృష్టించింది. ప్రభుదేవా– వడివేలు జోడీ అద్భుతమైన స్టెప్పులు వేసారు ఇందులో. ఇప్పుడు అదే పాట నుండి ఈ సినిమా టైటిల్ స్ఫూర్తి పొందింది. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. పెట్టా రాప్ పాటను ఈ సినిమా కోసం రీమిక్స్ చేశారు.

## జన విజ్ఞానవేదిక ఆధ్వర్యంలో పాఠశాల, మండల స్థాయి చెకుముకి పోటీలు

**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 25 న పాఠశాల స్థాయి, అక్టోబర్ 1 న మండల స్థాయి చెకుముకి పోటీలు నిర్వహిస్తున్నామని మండల కన్వీనర్ కె. సతీష్ బాబు తెలిపారు. ఎనిమిది, తొమ్మిది, పదవ తరగతి విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనవచ్చునని అయన తెలిపారు. విద్యార్థులలో సైన్స్ పట్ల అవగాహనా, నూతన దృక్పథంలు పెంపొందిచడానికి ఈ పోటీలు దోహద పడతాయని జె.వి.వి అధ్యక్షులు పాపారావు తెలిపారు. కావున ఆశక్తి గల ప్రాథమికోన్నత, ఉన్నత, ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు పాల్గొనవచ్చునని తెలిపారు. మరిన్ని వివరాలుకు 9059111210 ను సంప్రదించాలని మండల కన్వీనర్ సతీష్ బాబు తెలిపారు.

## అన్న సమారాధనలో పాల్గొన్న బత్తుల వెంకటలక్ష్మి



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం జాలిముడి గ్రామంలో శ్రీ లక్ష్మి గణపతి ఆలయం నందు గణపతి నవరాత్రి మహోత్సవాలలో భాగంగా ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అన్నసమారాధన పాల్గొని స్వామి వారిని దర్శించి తీర్థప్రసదములు స్వీకరించి స్వామివారి ఆశీర్వాదాన్ని స్వీకరించిన జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కో-ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ దుర్గ భవాని ఆటో యూనియన్ ఓనర్స్ అండ్ వర్కర్స్ ఆధ్వర్యంలో భారీఅన్న సమారాధన

సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా సీతానగరం బాలాజీ థియేటర్ సెంటర్ నందు గణపతి నవరాత్రి మహోత్సవాలలో భాగంగా గంగాభవాని ఆటో యూనియన్ ఓనర్ సెంటర్ వర్కర్స్ యూనియన్ చే 4000 వేల మందికి భారీ అన్న సమారాధన కార్యక్రమం జరుగుతుంది. కావున యావన్మంది భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని వినాయకుని ఆశీస్సులు పొందవలసిందిగా కోరుచున్నారు.

## ఎఫ్ ప్లస్ ఎఫ్ ఇస్ ఈక్వల్ టు మై ఫ్యామిలీ సినిమా షూటింగ్ ప్రారంభం



- కుటుంబ కథ అంశంతో నిర్మించే చిత్రానికి పూజా కార్యక్రమాలు నిర్వహించిన చిత్ర యూనిట్
- యువత సమాజంలో కుటుంబ బాధ్యత అనే అంశాలతో గొప్ప కుటుంబ కథా చిత్రం ప్రారంభం
- లోకల్ టాలెంట్ తో సినిమా ప్రయత్నం

**ములుగు, విశ్వం వాయిస్ న్యూస్:** ఎఫ్ ప్లస్ ఎఫ్ ఇస్ ఈక్వల్ టు మై ఫ్యామిలీ మూవీ షూటింగ్ ప్రారంభం ఎంసీఏ బాయ్స్ క్రియేషన్స్,మహేష్ నిర్మాణ సారధ్యంలో కుటుంబ కథ నేపథ్యంలో గొప్ప సందేశాత్మక చిత్రం షూటింగ్ సంబంధించిన పూజా కార్యక్రమాన్ని చర్ల మండల కేంద్రంలోని త్రికూట దేవాలయంలో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ భార్గవ్ మాట్లాడుతూ మినీ మూవీ చక్కని కదా అంశంతో కుటుంబ కథ సన్నివేశాలతో అద్భుతంగా కథ వచ్చిందని దీన్ని తెరమీదకి తీసుకొచ్చే అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని,సోమవారం త్రికూట దేవాలయంలో పూజా కార్యక్రమం నిర్వహించి మొదటి క్లాప్ కొట్టి షూటింగ్ కార్యక్రమాన్ని పూజతో ప్రారంభించామని గణపతి నిమజ్జన కార్యక్రమాలు అనంతరం త్వరలోనే షూటింగ్ ప్రారంభం అవుతుందని లోకల్ టాలెంట్ తో మినీ మూవీ తీసేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని దీనికి చర్ల మండలంలోని అధికారులు రాజకీయ నాయకులు ప్రజల సహాయ సహకారాలు అవసరమని మీ అందరి దీవెనలతో ఈ చిత్రాన్ని నిర్విరామంగా షూటింగ్ జరిపి విజయవంతంగా ముగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని డైరెక్టర్ వి భార్గవ్ తెలియజేశారు అయితే నేడు యువత కుటుంబంలో ఎలా పెరగాలి సమాజం పట్ల ఎలా గౌరవంగా బాధ్యతగా ఉండాలి అనే ప్రధాన అంశాలతో కుటుంబ కథా చిత్రాన్ని త్వరలో మీ ముందుకు తీసుకొస్తున్నామని చిత్ర యూనిట్ ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సినిమాకి నిర్మాత కే.మహేష్ ఎంసీఏ బాయ్స్ క్రియేషన్స్ బ్యానర్ పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు కెమెరా మ్యాన్ కె,నవీన్ ఎడిటర్ వెంకట్ సీనియర్ నటులు షార్ట్ ఫిలిం బెస్ట్ యాక్టర్ అవార్డు గ్రహీత జి .లక్ష్మణ్ కుమార్ ఈ సినిమాలో ప్రముఖ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ముహూర్తం షార్ట్ చేయడానికి సహకరించిన చర్లలోని ప్రసిద్ధి చెందిన త్రికూట దేవాలయం కమిటీ సభ్యులకు ఈ సందర్భంగా చిత్ర యూనిట్ ధన్యవాదాలు తెలియజేశారు,ఈ చిత్రంలో నటి నటులు శ్యామ్ సునార్కని, భార్గవ్,వంశీ,ప్రేమ్,ఈశ్వర్,లవన్ చంద్ర,సమీర్, చైతురావు,ఫర్జానా,లోహిత,మనీషా,హేమ సాద్విక,స్రవంతి, బేబీ సుగీతిక తదితరులు ఈ సినిమా నటిస్తున్నారు.

## ఆయిల్ దుకాణాలపై విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దాడులు


**- ఎక్కువ ధరలకు అమ్మిన వారిపై 8008203261నంబరకు ఫిర్యాదు చేయండి**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఎడిబుల్ ఆయిల్ ధరలు పెరుగుతున్న కారణము చేత విజిలెన్స్ డైరెక్టర్ జనరల్ హరీష్ కుమార్ గుప్తా వారి ఆదేశాల మేరకు రీజనల్ విజిలెన్స్ ఎస్.పి.కె. ఎస్. ఎస్. వి. సుబ్బారెడ్డి ఆద్వర్యంలో విజిలెన్స్ అధికారులు మంగళవారం తూర్పు గోదావరి జిల్లాలోని 3 (మూడు) హోల్ సేల్ మరియు 2 (రెండు) రిటైల్ ఎడిబుల్ ఆయిల్ దుఖానాలును మరియు కాకినాడ జిల్లాలోని 2 (రెండు) హోల్ సేల్ మరియు 1 (ఒక్క) రిటైల్ ఎడిబుల్ ఆయిల్ దుఖానాలును తనిఖీ చేసి వివిధ ఉల్లంఘనలు కారణముగా మొత్తం 9 (తోనిమిది) కేసులు నమోదు చేసియున్నారు. ఈ సందర్భముగా రీజనల్ విజిలెన్స్ ఎస్.పి. కె.ఎస్.ఎస్.వి. సుబ్బారెడ్డి, మాట్లాడుతూ రాజమహేంద్రవరం రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ పరిధిలోని మూడు జిల్లాలలో గల ఎడిబుల్ ఆయిల్ హోల్ సేల్, రిటైల్ వర్తకులు ఆయిల్స్ గరిష్ట అమ్మకపు ధర కన్న ఎక్కువ ధరలకు అమ్మిన, ఆయిల్స్ కృత్రిమ కొరత సృష్టించిన సంబందిత యాజమాన్యాల పై చట్టపరమైన చర్యలు తీసుకొనబడునని తెలిపియున్నారు. మరియు గరిష్ట అమ్మకపు ధర కన్న ఎక్కువ ధరలకు అమ్మినచో రీజనల్ విజిలెన్స్ ఎస్.పి.కె.ఎస్.ఎస్.వి. సుబ్బారెడ్డి, ఫోన్ నెంబర్ 8008203261కు తెలియచేయవలసి నదిగా కోరియున్నారు.

సమాచారం తెలిపిన వారి వివరములు గోప్యముగా వుంచబడును. ఈ తనిఖీలలో విజిలెన్స్ అధికారులు తాతారావు, నాగ వెంకట రాజు, విజయ్ కుమార్,నవీన్ కుమార్, ఫుడ్ సేఫ్టీ అధికారులు ,స్థానిక రెవెన్యూ అధికారులు, లీగల్ మెట్రాలజీ అధికారులు పాల్గొన్నారు.

## కోస్తా సమయం సంపాదకులు పడాల వీరభద్ర రావు మృతికి "రౌతు" సంతాపం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కోస్తా సమయం పత్రిక సంపాదకులు, అల్లూరి సీతారామరాజు జాతీయ యువజన సంఘం అధ్యక్షులు పడాల వీరభద్ర రావు మృతికి మాజీ ఎమ్మెల్యే,రుడా మాజీ చైర్మన్ రౌతు సూర్య ప్రకాశరావు సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం స్థానిక గోరక్షణ పేటలోని పడాల గృహానికి వెళ్లి అక్కడ వీరభద్ర రావు పార్థివ దేహంపై పూల మాల వేసి నివాళులర్పించారు. పాత్రికేయ వృత్తిలోనే కాకుండా ప్రవృత్తిగా వీరభద్ర రావు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు చరిత్ర ను భావి తరాలకు తెలియజెప్పేందుకు, వివిధ రూపాలలో కృషి చేశారని రౌతు సూర్యప్రకాశరావు గుర్తు చేశారు.
ఆయన మృతి ఒక లోటని పేర్కొన్నారు. వీరభద్ర రావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## 19న బీసీ జన గణన పై బీసీ అసెంబ్లీ

**బీసీ సంఘాలు, మేధావులు తరలిరండి**

**బి.ఎస్.పి జిల్లా అధ్యక్షుడు పట్నాల విజయకుమార్**

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** బీసీ జనగణన అంశంపై బీసీ అసెంబ్లీ పేరుతో ఈనెల 19వ తేదీన రాజమహేంద్రవరంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్టు బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పట్నాల విజయకుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. స్థానిక గోకవరం బస్టాండ్ వద్దనున్న అంబేద్కర్ భవన్లో గురువారం మధ్యాహ్నం 3 గంటలకు ఈ బీసీ అసెంబ్లీ రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బి.ఎస్.పి రాష్ట్ర అధ్యక్షులు బి. పరంజ్యోతి, రాష్ట్ర కోఆర్డినేటర్ జే.పూర్ణచంద్రరావు, మరొక రాష్ట్ర కోఆర్డినేటర్ జి చిత్ర సేన హాజరవుతున్నారని తెలిపారు. కంద్ర ప్రభుత్వం జాతీయస్థాయిలో కుల గణన నిర్వహించి బీసీలకు జనాభాను బట్టి పార్లమెంట్, అసెంబ్లీలో సీట్లు రిజర్వు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రస్థాయిలో కుల గణన నిర్వహించి స్థానిక సంస్థల్లో, నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా, ఉద్యోగాల్లో బీసీ జనాభాను బట్టి కోటాలను నిర్ణయించి బీసీలకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో బీసీ రక్షణ చట్టాన్ని వెంటనే తీసుకుని రావాలని పట్నాల విజయకుమార్ డిమాండ్ చేశారు. తూర్పుగోదావరి జిల్లాలోని బీసీ సంఘాలు, బీసీ మేధావులు ఈ సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No3-168, Pedda Brahmangarueedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin533346. Ph 09246033999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No 9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com